కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శనివారం 31 మే 2025
సంపుటి: 15, సంచిక: 54, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ఉగ్రవాదులకు కొలంబియా సంతాపం

కొలంబియా తీరుపై శశిథరూర్ బృందం అసహనం




2

## జూన్ 4న కూటమి వెన్నుపోటు దినం

కూటమి అరాచక పాలనకు ఏడాది

జగన్ పిలుపు మేరకు కార్యక్రమాలు: సజ్జల



2

# రేవంత్ రెడ్డి నోట... మన పాకిస్తాన్ మాట

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై ఎవరితో చర్చించారో కవిత ప్రకటించాలి

పీవోకెను పాక్‌కు అప్పగించింది కాంగ్రెస్ కాదా

ఉగ్ర దాడులను కాంగ్రెస్ లా సంతాపాలతో సరిపుచ్చుకోలేదు

సైన్యం సాహసాన్ని తక్కువ చేయడం దారుణం

పాక్‌కు మద్దుతగా మాట్లాడడం దుర్మార్గం

బీఆర్ఎస్‌లో ఆస్తుల పంపకం అధికారం కోసమే కొట్లాట

కవిత వ్యవహారంతో బీజేపీకి సంబంధం లేదు

మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ మే 30 (నిఘా న్యూస్):** భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండిపడ్డారు. మన ఎంపీలు పార్టీలను పక్కన పెట్టి ప్రపంచమంతా తిరుగుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రపంచానికి చెబుతున్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అసలు పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు. కాంగ్రెస్ కారణంగానే పీవోకే అంశం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. ఉగ్రవాదులు దాడి చేస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లాగా సంతాపాలతో ..మిగతా 2లో




## దేశ ప్రగతిని మార్చిన పీవీ సంస్కరణలు

అమరావతిలో తొలి క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు

అప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్, ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్

సంపద సృష్టిలో పారిశ్రామికవేత్తలే కీలకం

సీఐఐ సదస్సులో సీఎం చంద్రబాబు

**న్యూఢిల్లీ మే 30(నిఘా న్యూస్):** సంపద సృష్టి జరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేమని సంపద సృష్టి పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సంపద సృష్టిలో ఏపీకి పారిశ్రామిక వేత్తలు సహకరించాలని కోరారు. పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయన్నారు. 1990లో ఇంటర్‌నెట్ విప్లవం వచ్చిందని, దాన్ని ముందుగా అందుకున్న వాళ్లలో తానూ ఒకడినని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌కు జనాభా అనుకూలత ఉందన్న చంద్రబాబు. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను భారత్ సరిగ్గా ఉపయోగించుకోవా లన్నారు. దిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలు, ఏపీలో అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలను వివరించారు. గతంలో ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్నప్పుడు వరుసగా 7-8 ఏళ్లు సీఐఐ సదస్సులు నిర్వహించాం. మొదటి నుంచి ..మిగతా 2లో

## పాక్‌పై ప్రతీకారం తీర్చుకున్నాం

గతంలో చేసిన వాగ్దానాన్ని తీర్చుకుని మళ్లీ మీ ముందుకు వచ్చాను

పాకిస్తాన్‌ను మోకాళ్లపై నిలబెట్టాం

అయినా ఆపరేషన్ సింధూర్ ముగిసి పోలేదు

బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ ప్రసంగం



2

## కేసీఆర్‌తో ఈటల దోస్తానా!



2

కాళేశ్వరంపై హరీష్ రావుతో రహస్య చర్చలు

కమిషన్ ముందు ఒకే మాట చెప్పాలని నిర్ణయం

కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు



## కేసీఆర్ చుట్టూ ఉన్న దయ్యాల పేర్లను కవిత ప్రకటించాలి

బీఆర్ఎస్-బీజేపీ బంధాన్ని కవిత నిర్ధారించారు

కాళేశ్వరం తీర్పు అనంతరం కఠిన చర్యలు తప్పవు

మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్ మే 30(నిఘా న్యూస్):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. శుక్రవారంగాంధీభవన్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్ చేశారు. కవిత ఎపిసోడ్ టీ- కప్పులో తుఫాన్ అని కొట్టిపారేశారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు చేశారని అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ దగ్గర దెయ్యాలు ఉన్నాయని కవిత అంటున్నారని.. ఆ దెయ్యాలు ఎవరో కవితనే చెప్పాలని అన్నారు. దేవుడు, దెయ్యాలు అంటున్న కవిత నోరు ఎందుకు విప్పడం లేదని ప్రశ్నించారు. కవిత నోరు విప్పాలని ఆమె ఏం చెబుతుందో వినాలని తాము కూడా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కి బీజేపీతో బంధం ..మిగతా 2లో

## ప్యాకేజీ కుదరకనే... బీజేపీలో బీఆర్ఎస్ విలీనం ఆలస్యమైంది



కరీంనగర్ నుండి నాపై దాడి మొదలైంది: ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్ మే 30 (నిఘా న్యూస్):** బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. సొంత పార్టీ నేతలను ఉద్దేశించిన మాట్లాడిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్‌లో తన అభిప్రాయం చెప్పినందుకు కరీంనగర్ నుంచి తన మీద యుద్ధం స్టార్ట్ అయిందని పరోక్షంగా బండి సంజయ్‌ను ఉద్దేశించి కామెంట్స్ చేశారు. గతంలో కిషన్ రెడ్డికి రాజాసింగ్‌కు మధ్య బండి సయోధ్య కుదిర్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా బండి సంజయ్‌ను టార్గెట్ చేస్తూ రాజాసింగ్ వ్యాఖ్యలు చేయడం కమల దళంలో మరోసారి చర్చకు దారి తీసింది. కవిత చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సమర్థించారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనమంటూ కవిత చెప్పిన మాటలు నిజమేనేమో అని అన్నారు. పెద్ద ప్యాకేజీ దొరకితే తమ వాళ్లు ఎప్పుడో బీఆర్ఎస్‌తో కలిసిపోయేవారని అన్నారు. ప్రతీ ఎన్నికల్లో బీజేపీ నేతలు కుమ్మక్కయ్యారని అందువల్ల పార్టీ చాలా నష్టపోయిందంటూ రాజాసింగ్ సంచలన కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే.

## త్వరలో సంక్షేమ క్యాలెండర్

కడప మహానాడు అద్భుత విజయం.. కార్యకర్తల సమిష్టికృషి అభినందనీయం

టెలి కాన్ఫరెన్స్‌లో నేతలను ప్రశంసించిన బాబు

2



## రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్

కమిషన్ ముందు చర్చించే అంశాలపై హరీష్ తో సుదీర్ఘంగా చర్చించిన కేసీఆర్

**గజ్వేల్ మే 30(నిఘా న్యూస్):** కేవలం రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం విచారణ కమిషన్ ఏర్పాటు చేసిందని కేసీఆర్ ఆరోపణలు చేశారు. జూన్ 5న కేసీఆర్, జూన్ 9న హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై చర్చలు జరిపారు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్, ..మిగతా 2లో

# రేవంత్ రెడ్డి నోట... మన పాకిస్తాన్ మాట

మొదటి పేజీ తరువాయి...

సరిపుచ్చుకోలేదు. పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రయిక్ చేసింది మోదీ సర్కారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్‌కు ఎలా నరకం చూపించామో ప్రపంచం చూసిందని కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మన పాకిస్థాన్ అని అన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మనస్సులో ఏముందో అదే బయటకు వచ్చిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి ఈ జన్మలో ప్రధాని అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు. అసలు పీవోకెను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లే పీవోకె అంశం ఇంకా రావణ కాష్టంగా రగులుతూనే ఉందని అన్నారు. ఉగ్రవాదులు దాడి చేస్తే, గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లా సంతాపాలతో సరిపుచ్చుకోలేదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశ ప్రజలు కోరుకున్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదులకు ప్రధాని మోడీ తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను భారత సైన్యం స్పష్టంగా వివరించిందని, ఇది ఎవరికీ తెలియకుండా జరిగింది కాదని పేర్కొన్నారు. భారత్ తమపై దాడులు చేసిందని పాక్ ప్రధాని కూడా ప్రపంచ దేశాల ముందుకు ఒప్పుకున్నారని, కానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాబర్ట్ వాద్రా ఈ విషయంలో వితండవాదం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్, రాబర్ట్ వాద్రా, రేవంత్‌రెడ్డి. ముగ్గురూ దేశ సైనికశక్తిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైన్యం విజయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఏం సాధించారని తిరంగా ర్యాలీలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. సైన్యం విజయాన్ని తిరంగా ర్యాలీ పేరుతో దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్ రెడ్డికి అది బీజేపీ కార్యక్రమంగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు. తిరంగా ర్యాలీలు బీజేపీ జెండాతో కాదని, జాతీయ జెండాలతో నిర్వహిస్తున్నామని కౌంటర్ ఇచ్చారు. తిరంగా ర్యాలీ రాజకీయ కార్యక్రమం కాదని అనేక సార్లు చెప్పామని గుర్తు చేశారు. 1971లో భారత సైన్యం లాహోర్ వరకు వెళ్తే, అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆర్మీని తిరిగి వెనక్కి పిలిపించారని ఆరోపించారు. అప్పట్లో 91 వేల మంది పాక్ సైనికులను భేషరతుగా విడుదల చేశారని అన్నారు. కిషన్‌రెడ్డి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అంశంపై స్పందించారు. బీజేపీపై కవిత ఆరోపణలు చేయడం ఏంటి కవిత ఎందుకు జైలుకు పోయింది వాళ్లకు ఉన్న క్రెడిట్ ఏంటి అని ప్రశ్నించారు. ఇది డాడీ డాటర్, సిస్టర్ బ్రదర్ సమస్య అని స్పష్టం చేశారు. అది ఓ డ్రామా వాళ్ళ డ్రామాలో తాము భాగస్వామ్యం కాదలచుకోలేదని తెలిపారు. ఆ సమస్య పార్టీ అంతర్గత, ఫ్యామిలీ అంతర్గత సమస్య కావొచ్చు.తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని, కవిత ఎపిసోడ్ పై ఎవరు ఏ పార్టీ స్పందించొద్దన్నారు. మా పార్టీ నేతలు కూడా ఇలాంటి అంశంపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు. అది అధికారం, ఆస్తి కోసమో జరుగుతున్న ఘర్షణ. దాన్ని రాజకీయ, తెలంగాణ అంశంగా చూడొద్దని కిషన్‌రెడ్డి తెలిపారు. బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిపారో డాడీ కేసీఆర్ బయట పెట్టాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, ఆ కంపెనీలో వీరంతా డైరెక్టర్లు, వాళ్ల మధ్యలో ఆస్తుల కొట్లాట. లేక అధికారం కోసం చేసుకుంటున్న ఘర్షణలపై మేము ఎందుకు మాట్లాడాలి, తెలంగాణ ప్రజలకు సంబంధించి విషయం వస్తే తప్పకుండా మాట్లాడుతాం అని కిషన్ రెడ్డి అన్నారు.

## పాక్‌పై ప్రతీకారం తీర్చుకున్నాం

పాట్నా మే 30 (నిఘా న్యూస్):

పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తామని బిహార్ పర్యటన సందర్భంగా గతంలో తానిచ్చిన హామీ నేరవేర్చానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రతిదాడి చేసి ప్రతీకారం తీర్చుకున్నా మని అన్నారు. భారత్ మహిళల సిందూరం శక్తి ఎలా ఉంటుందో పాకిస్థాన్ చూసిందని ప్రధాని మోదీ అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ తమకు రక్షణగా ఉందని ఉగ్రవాదులు భావిస్తున్నారని, వారికి సైతం భారత్ దెబ్బ ఎలా ఉంటుందో రుచి చూపించామని ఎద్దేవా చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బిహార్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఆయన కరకట్‌లో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ శ్రీరాముడు ఒక్కసారి మాట ఇచ్చారంటే దానికి కట్టుబడి ఉంటారన్నారు. అదే విధానాన్ని తామూ అనుసరిస్తున్నట్లు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన రెండో రోజు అంటే మే 24వ తేదీన బిహార్‌లో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తామంటూ బిహార్‌లోని మధుబన్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రకటించారు. నాడు ఇచ్చిన మాటకు కట్టుబడి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ వాగ్దానం చేసిన 35 రోజులకు మళ్లీ తాను బిహార్‌కు వచ్చానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. అంతే కాదు, పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామని



ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇది నయా భారత్ శక్తి అంటూ ఆయన అభివర్ణించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు భారత్ శక్తి బాగా అర్థమైందన్నారు. అయితే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ జరుపుతున్న పోరు ఆగలేదని స్పష్టం చేశారు. మరోసారి ఈ తరహా దాడి జరిగితే మాత్రం పాము తలను నాశనం చేస్తామని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ను ప్రధాని మోదీ పరోక్షంగా హెచ్చరించారు. మరికొన్ని నెలల్లో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని ఎన్డీయే కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 80 స్థానాలను గెలుచ ుకుని అతి పెద్ద పార్టీగా అవతరించింది. ఇవే ఎన్ని కల్లో జేడీయూ 45 స్థానాలకు కైవసం చేసుకుంది. మిత్ర ధర్మంలో భాగంగా సీఎం పదవి నితీశ్ కుమా ర్ చేపట్టారు. అదీకాక గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 29 స్థానాలను ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు గెలుచుకున్న విషయం విదితమే.

## జూన్ 4న కూటమి వెన్నుపోటు దినం

అమరావతి మే 30 (నిఘా న్యూస్):

రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ అరాచక, మోసపూరిత పాలనకు జూన్ 4కు ఏడాది అవుతుందని వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి అన్నారు. ఆ రోజు వైసిపి నిరసన దినంగా పిలుపునిచ్చిందని అన్నారు. అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన చంద్రబాబు పాలనకు నిరసనగా జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమానికి జగన్ పిలుపునిచ్చినట్లు తెలిపారు. ప్రతీ జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడిరచారు. ఏడాదిలో ఒక్కటంటే ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. ప్రశ్నించే గొంతులు లేవకుండా భయోత్పాతాన్ని సృష్టించిన ప్రభుత్వం దేశ చరిత్రలోనే ఉండదన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి ఏడాది లోనే 95 శాతం హామీలు అమలు చేశారని కొనియాడారు. ఏడాదిలో ఎంత విధ్వంసం చేయాలో చంద్రబాబు చూపించారని ఎద్దేవా చేశారు. అధికారం చేతిలో ఉంటే ఎన్ని దాడులు చేయొచ్చనేది చేసి చూపించారన్నారు. సంపద సృష్టిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చారని,ఇప్పుడు పీ4 అంటున్నారని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి తెలిపారు. ఎవర్నో తీసుకువస్తాను మీరు మీరు చూసుకోండి అంటున్నారని, ఈ మధ్య మరీ బరితెగించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎవరూ ప్రశ్నించకుండా హింసాకాండ క్రియేట్ చేస్తున్నారన్నారు. గతంలో మామకు వెన్నుపోటు పొడిచారు. ఇప్పుడు రాష్ట్ర ప్రజలందరికీ పొడుస్తున్నారని విమర్శించారు. వెన్నుపోటుకు పేటెంట్ అంటే చంద్రబాబే గుర్తుకు వస్తారన్నారు.. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో జూన్ 4న పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన వెన్నుపోటుదినం పోస్టర్‌ను నేతలతో కలిసి సజ్జల ఆవిష్కరించారు. చంద్రబాబు సీఎంగా తొలి ఏడాదిలోనే రూ.1.49 లక్షల కోట్లు అప్పులు చేశారు. ఆ సొమ్ము దేనికి వినియోగించారో తెలియదు. ఆనాడు మామకు వెన్నుపోటు- పొడిస్తే, ఈ రోజు నేరుగా తనను నమ్మి ఓటు వేసిన ప్రజలకే వెన్నుపోటు పొడిచారు. దీనిని ప్రశ్నిస్తూ వైయస్‌ఆర్‌సీపీ వెన్నుపోటు-దినంను నిర్వహిస్తోంది. నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణులు ర్యాలీలుగా వెళ్ళి స్థానికంగా ఉన్న అధికారులకు మెమోరాండంలు సమర్పిస్తాయి. ఎన్నికల హామీలను అమలు చేయాలని, ఈ ఏడాది కాలంగా ప్రజలకు ఇస్తామన్న అన్ని పథకాల లబ్ధిని దానిని తక్షణం విడుదల చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు మోసపోయిన ప్రజలు కూడా పాల్గొని, ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిస్తున్నామని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

## కేసీఆర్ చుట్టూ ఉన్న దయ్యాల పేర్లను కవిత ప్రకటించాలి

మొదటి పేజీ తరువాయి...



ఉందని కవిత స్వయంగా చెప్పారని గుర్తు చేశారు. బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్‌కు ఈడీ అంటే ఉత్సాహం ఎక్కువగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈడీ అధికారులు తన ఇం టికి ఎప్పుడూ రాలేదని, వారు తన ఇంటికి ఎందు కు రావట్లేదో కేటీఆర్ అడిగితే బాగుంటుందని చెప్పారు. ఢిల్లీలో బీజేపీ, బీఆర్ఎస్‌కు దోస్తానా ఉందని ఆరోపించారు. కవితనే ఆ విషయం స్వయంగా చెబుతున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం రేవంత్ రెడ్డిని కలవడం లేదని ప్రతిపక్షాలు చెబుతున్నాయి. కానీ అర్ధరాత్రయినా రాహుల్‌గాంధీని కలిసే చనువు రేవంత్‌రెడ్డికి ఉందని స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలోని భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఎవరిని పిలవాలో తమ ప్రభుత్వం చెప్పదని తేల్చిచెప్పారు. ప్రభుత్వమే చెప్పేది ఉంటే కేసీఆర్‌నే ముందు పిలవాలని చెప్పేవాళ్లమని అన్నారు. కాళేశ్వరంలో ఎల్ అండ్ టీ కంపెనీ కూడా ముద్దాయిగా ఉందని చెప్పారు. తప్పు చేసి దొరికి కూడా తండ్రి, కొడుకులు(కేసీఆర్, కేటీ-ఆర్) దబాయిస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత తప్పుచేసిన వారిపై సీరియస్ యాక్షన్ ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

## రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్

మొదటి పేజీ తరువాయి...

హరీష్‌రావు భేటీ ముగిసింది.. సుమారు మూడున్నర గంటలపాటు సమావేశం కొనసాగింది. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన విచారణపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరంపై ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన రిపోర్టును నిర్మాణ సంస్థను తప్పు పట్టడంపై చర్చించారు. ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ సంస్థ ప్రశ్నని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించారు. నిర్మాణ సంస్థ లేఖతో ఎన్‌బీఎస్‌ఏ నివేదికలో డొల్లతనం బయటపడిరదని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు జరిగిన ప్రక్రియనంతా వివరించేందుకు వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కమిషన్ కోరనున్నట్లు నిర్ణయించారు. కాగా కాళేశ్వరం బ్యారేజీలపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీ-వల తెలిసింది.

## త్వరలో సంక్షేమ క్యాలెండర్

అమరావతి మే 30 (నిఘా న్యూస్):

కడప మహానాడు అద్భుతంగా జరిగిందని జిల్లా నాయకత్వమంతా కలిసి పనిచేసి విజయవంతం చేశారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సక్సెస్ చేసిన నేతలను అభినందించారు. కార్యకర్తలకు హ్యాట్సాఫ్ అని అభినందించారు. నాయకత్వం సమిష్టిగా పనిచేస్తే ఏ కార్యక్రమమైనా సజావుగా జరుగుతుందని కడప మహానాడుతో నిరూపితమైందన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు, గ్రామస్థాయి నాయకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మంత్రులంతా కార్యకర్తల్లా పనిచేసి స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. మహానాడుకు ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రావడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. మహానాడులో ప్రవేశపెట్టిన నా తెలుగు కుంటుంబంలోని ఆరు శాసనాల కాన్సెప్ట్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తున్నామన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా నిర్ణయాలపై ప్రజల్లో సానుకూలత ఉందని తెలిపారు. ప్రజలకు ఏడాది పాలనలో ఏం చేశామో రాబోయే రోజుల్లో ఏం చేస్తామో మహానాడు ద్వారా వివరించామన్నారు. ప్రజలతో నాయకులు మరింత మమేక మవ్వడం ద్వారా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలపై నిరంతరం చర్చించేలా చూడాలని సూచనలు చేశారు. తాను ప్రతి నెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి కారణం కూడా అదే అని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేలు కూడా విధిగా పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు ప్రారంభిస్తామని ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా సంక్షేమ కేలండర్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడిరచారు. మరోవైపు కోనసీమ జిల్లాలో శనివారం సీఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా ముమ్మరంగా ఏర్పాట్లు జరుగు తున్నాయి. శనివారం మధ్యాహ్నం ముమ్మిడివరం మండలం సి.హెచ్.గున్నేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌లో సీఎం దిగనున్నారు. అక్కడ నుంచి బయలుదేరి మధ్యాహ్నం కాట్రేనికోన మండలం చెయ్యారులో ఉపాధి హామీ పథకంలో పూడికతీత తీసే ఉపాధి కూలీలతో మాటామంతి నిర్వహిస్తారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు అర్హులకు పింఛన్ పంపిణీ చేయనున్నారు. అదే గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో గ్రామస్తులతో సమావేశం కానున్నారు. అక్కడే జిల్లాకు సంబంధించి పేదల సేవలో బంగారు కుటుంబ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం సీహెచ్ గున్నేపల్లి గ్రామంలో 3:35 గంటలకు నియోజకవర్గం లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశంలో పాల్గొననున్నారు. 5:15 గంటలకు గున్నేపల్లి హెలిప్యాడ్ నుంచి తిరిగి ప్రయాణం కానున్నారు. జిల్లాలో సుమారు ఐదు గంటల పాటు సీఎం పర్యటన జరగనుంది. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఎస్పీ కృష్ణారావు, చంద్రబాబు నాయుడు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజులు పరిశీలించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సహకరించాలని వారు కోరారు.

## కేసీఆర్‌తో ఈటల దోస్తానా!

హైదరాబాద్ మే 30(నిఘా న్యూస్):

కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు వచ్చారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామీర్ పేటలో రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు కున్నారన్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని వందసార్లు చెప్పామన్నారు. కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రయిక్ చేస్తోందని దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా. భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి. షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్ మోదీ పార్టీలో ఉన్నారా కేసీఆర్ పార్టీలో ఉన్నారా కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల, కేసీఆర్‌తో చేతులు కలుపు తున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్ కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.భారత్- పాక్ అంశపై స్పందించారు. పాక్‌పై యుద్ధం సరిగా చేయక ట్రంప్‌కు భయపడి విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి, కోల్పోయింది ఏంటి చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని, ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని, సర్జికల్ స్ట్రయిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు. సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారు. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఇందిరాగాంధీ గొప్పతనాన్ని ఆనాడు వాజ్‌పేయీ కూడా గుర్తించి,అపర కాళీ అని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అసలు ఇందిరాగాంధీకి, మోదీకి పోలిక ఏంటని ప్రశ్నించారు. భారత్ పాక్ యుద్ధం ఎందుకు ఆపారో చెప్పాలని డిమాండ్ చేశారు యుద్ధానికి తాము సంపూర్ణ మద్దతిచ్చామని చెప్పారు. యుద్ధం వాస్తవాలేంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం కేంద్రంపైన ఉందన్నారు. రాహుల్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

## దేశ ప్రగతిని మార్చిన పీవీ సంస్కరణలు

మొదటి పేజీ తరువాయి...

పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వచ్చానని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. సీసీ కెమెరాలు, సెన్సార్లు, ఐఓటీలు ఇలా చాలా టెక్నాలజీ వచ్చింది. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామికవేత్తలే. నేను నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నా, చాలా మంది నాయకులను చూశాను. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ప్రధానిగా ఉన్నారు. మోదీ నాయకత్వం దేశానికి ఓ ప్రధాన బలం అన్నారు. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నాను.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటున్నాను. విశాఖలో టీసీఎస్ మొదలవుతోంది. ఆర్సెల్లార్ మిట్టల్ పరిశ్రమ ప్రారంభం కాబోతోంది. విశాఖకు గూగుల్ రాబోతోంది. ఏపీలో గ్రీన్ ఎనర్జీకి మంచి అవకాశాలు ఉన్నాయని వివరించారు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ.. అన్నింటిలోనూ ఏపీ ముందు వరుసలో ఉంది. గ్రీన్ ఎనర్జీ కోసం ఎన్నో కంపెనీలు చాలా ఆసక్తిగా ఉన్నాయి. ఏడాదిలో రూ.5లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు అందుకున్నాం. ఈ ప్రాజెక్టుల ద్వారా నాలుగున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయి. మైనింగ్, టూరిజంలోనూ ఏపీలో మంచి అవకాశాలు ఉన్నాయని బాబు అన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటవుతోంది. 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త రావాలన్నదే నా లక్ష్యం అన్నారు. దావోస్‌లో ఏటా పారిశ్రామికవేత్తల సదస్సు జరుగు తుందని, అక్కడికి వెళ్లొద్దని కొందరు తనకు సూచించారని చంద్రబాబు తెలిపారు. అక్కడ ప్రముఖులతో సంబంధాల దృష్ట్యా పేదలు ఓట్లు వేయరని చెప్పారని గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రధాని కూడా దావోస్ వెళ్లలేదని పేర్కొన్నారు. 1995 నుంచి తాను మాత్రమే దావోస్‌కు తరచూ వెళ్తున్నానని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. సంపద సృష్టి జరగాలని, అది పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమని ఉద్ఘాటించారు. సంపద సృష్టి ద్వారానే పేదల ఆదాయం పెరుగుతుందని స్పష్టం చేశారు. ఏపీ అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ విధానాలపై ప్రసంగించారు. ఆదాయం పెరిగితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చని వెల్లడిరచారు. సరైన సమయంలో దేశానికి ప్రధానిగా నరేంద్రమోదీ ఉన్నారని ప్రశంసించారు. భారత్‌కు మోదీ నాయకత్వం ప్రధాన బలమని కొనియాడారు. చైనా ఆర్థిక వ్యవస్థ భారత్‌కు నాలుగున్నర రెట్లు, అలాగే అమెరికా ఆర్థిక వ్యవస్థ ఏడు రెట్లు ఎక్కువని వివరించారు. సరైన పాలసీలు రూపొందిస్తే మన ప్రగతిని ఎవరూ ఆపలేరని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశానికి రానున్న పదేళ్లు అత్యంత కీలకమని అన్నారు. హైదరాబాద్ బ్రౌన్ ఫీల్డ్ సిటీ అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ అని అభివర్ణించారు.

## ఉగ్రవాదులకు కొలంబియా సంతాపం

న్యూఢిల్లీ మే 30(నిఘా న్యూస్):

ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరుల పట్ల కనీస సానుభూతి వ్యక్తం చేయకపోగా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో చనిపోయినవారికి మాత్రమే సంతాపం తెలిపిన కొలంబియా ప్రభుత్వ వైఖరి తీవ్రంగా నిరాశపరిచిందని భారత ప్రతినిధి శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులు, భారత్ తీసుకున్న చర్యలను కొలంబియా అధికారులకు వివరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు శశిథరూర్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడంపై కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ అసహనం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పాకిస్థాన్ అనుసరిస్తున్న విధానాన్ని ఎండగట్టేందుకు భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు పలు దేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అందులో శశిథరూర్ నాయకత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాకు వెళ్లింది. ఈక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద దాడుల బాధితులపై సానుభూతి వ్యక్తపరచకుండా భారత్ దాడుల తర్వాత పాక్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడం మమ్మల్ని నిరాశ పరిచింది. మా ఆత్మరక్షణ హక్కును మాత్రమే మేము వినియోగిం చుకున్నాం. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులను గురించి కొలంబియా అధికారులతో వివరంగా మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ దేశం కూడా అనేక ఉగ్రదాడులను చూసింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా భారత్ అనేక దాడులను భరించింది.

# పోలీసు డ్రైవర్లకు శిక్షణ



**నారాయణపేట, మే 30(నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ఈ లెర్నింగ్ సెంటర్. ఎంటిఓ ఆర్ఎస్ఐ శివ శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శివ శంకర్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్, ఎస్హెచ్ ఓ దగ్గర విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు రాత్రి సమయంలో వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు నేరాలు జరగకుండా చూడాలని సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. వాహనాలకు ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల మెకానిజం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతిరోజు శుభ్రపరుస్తూ కండిషన్ లో ఉంచుకోవాలని సమయానికి ఆయిల్ సర్వీసింగ్ చేయించుకోవాలని సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో పై అధికారులకు వాహనాన్ని అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. వాహనాన్ని నడిపించే సమయంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్నవుట్ యూనిఫామ్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సైన్ బోర్డ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తుపదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని హెచ్చరించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న మోటార్ వాహనాల మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని పోలీసు మోటార్ వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ అందజేసిన మాజీ మున్సిపల్ చైర్మన్



**తూప్రాన్, మే 30 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డులో బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను పంపిణి చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్, పేదోడికి ఆపన్న హస్తముగా సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగ పడుతుందని వారన్నారు. ఇందులో కార్యక్రమంలో తలారి మల్లేష్, భైరం సత్యలింగం, సత్తార్, ప్రభాకర్, భాస్కర్, నాగరాజు, మల్లేష్, హాలీంబాయ్, అర్బాస్, ఎర్రుల రామ్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.


# అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్ బాబు



**కింగ్‌కోటి, మే 30 (నిఘా న్యూస్):** నగరంలోని హైదరాబాద్ జిల్లా కింగ్ కోటి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ రాజేంద్రనాథ్ పదవి విరమణ పొందడంతో నూతనంగా హైదరాబాద్ జిల్లా కింగ్ కోటి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ సంతోష్ బాబు పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్ బాబు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కింగ్ కోటి సూపరింటెండెంట్ గా బాధ్యతలు అప్పగించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా విధులు నిర్వహిస్తానని తెలిపారు. హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఒక ప్రత్యేకత ఉందని గుర్తు చేశారు. రోగులకు ఉన్నతమైన వైద్య సేవలు అందించడానికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత



**చిలుకానగర్, మే 30(నిఘా న్యూస్):** చిల్కానగర్ కార్పొరేటర్ గీత శుక్రవారం చిల్కానగర్ నివాసి శంకరయ్య కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరమని అర్హులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధిత కుటుంబాలకి ఎక్కువ డబ్బులు అందేలా ప్రత్యేక చొరవ చూపుతున్నారని వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్, బంటి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరమని అర్హులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధిత కుటుంబాలకి ఎక్కువ డబ్బులు అందేలా ప్రత్యేక చొరవ చూపుతున్నారని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్ ,శ్యామ్, బంటి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి

# ఎమ్మెల్యే భూమి పూజ

**నిజాంపేట్, మే 30 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ లో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వము అని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పేదవారి కళ్ళల్లో చిరునవ్వు చూడాలని కాస్త ఇబ్బందులు ఉన్న ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఆ దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు పోతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం వారి పార్టీ కార్యకర్తలకి సంక్షేమ పథకాలు అందజేసేవారు. గత ప్రభుత్వం అప్పుల వలన ఆర్థిక అవరోధాలు ఉన్నా ప్రతి ఇంట్లో అర్హులైనటువంటి వారికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందని తెలియజేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడి లాగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఏలాంటి ఇబ్బందులు కాకుండా సమర్థవంతంగా పని చేయాలని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హౌసింగ్ ఏఈ ఎంపీడీవో సంగ్రామ్ తహసిల్దార్ నాగజ్యోతి కాంగ్రెస్ మండల అధ్యక్షులు శంకర్ గౌడ్ మాజీ తాజా ఎంపీటీసీ లింగారెడ్డి కాంగ్రెస్ నాయకులు రాధాకృష్ణ, మాజీ తాజా ఎంపిటిసి రాములు మాజీ ఎంపీటీసీ మన్నె



కృష్ణ పండుగు కిష్టయ్య కాలేరు చరణ్ జలా శంకర్ జింకల వెంకటేష్, సంగమేశ్వర్ నారాయణరెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ మధిర రవి సుదర్శన్ ప్రవీణ్ గౌడ్ శ్రీను నాయక్ ఆర్ ఐ జాన్సన్ పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరైనా అభివృద్ధికి నోచుకోని హైదర్ గూడ







ఇప్పుడైనా పట్టించుకోవాలని మహిళల విజ్ఞప్తి

**తూప్రాన్, మే 30 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధి 12వ వార్డు హైదరగూడలో పురాతన డ్రైనేజీలు ధ్వంసమై ఘోర దుస్థితి ఏర్పడిందని 12వ కాలనీవాసులు వారి బాదను వ్యక్తం చేశారు, తూప్రాన్ మున్సిపల్ అభివృద్ధి దృష్ట్యా గతంలో 30 లక్షలకు పైగా నిధులు మంజూరు అయిన సిసి రోడ్లకు అండర్ డ్రైనేజీ కాలువలకు నిధులను వాడలేదన్నారు, వాటిని పక్కదారి పట్టిస్తూ గతంలో ఉన్న ప్రజా ప్రతినిధులు స్వాహా చేశారని తీవ్రంగా ఖండించారు, ఇప్పుడు పాత డ్రైనేజీలకు పై పై పూత అన్న చందంగా పైకప్పు వేయడం ఏమిటి అని ప్రశ్నించారు, గత టిడిపి ప్రభుత్వ హాయంలో వేసిన డ్రైనేజీలు మాత్రమే ఉన్నాయని అవి పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు. తూప్రాన్ గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో మాజీ సర్పంచ్ కమ్మరి సత్యనారాయణ, శివమ్మ లు వేసిన కాంక్రీటు డ్రైనేజీలను ఎంపిక చేసుకొని వాటిపైన బండలను పరిచి స్లాబ్ వేసే ప్రయత్నం చేస్తున్నారని కాలనీ లోపల ఉన్న డ్రైనేజీలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని వాటిని పూర్తిగా తొలగించి నూతన డ్రైనేజీలకు శ్రీకారం చుట్టాలని వారన్నారు. మంజూరైన నిధులను అండర్ డ్రైనేజీ కాలువలకు సీసీ రోడ్ల నిర్మాణాలకు ఉప యోగించాలన్నారు.

లేనిపక్షంలో ఇప్పుడు వేస్తున్న పైకప్పును కాంట్రాక్టర్లు నిలిపివేయాలని తీవ్రంగా ఖండించారు, వారం రోజుల క్రితం 12వ వార్డు దుస్థితిపై తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డికి దుస్థితిపై లేఖ సమర్పించామని కాలనీ మహిళలు యువకులు తెలిపారు.

# హబ్సిగూడలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



- మధురానగర్‌లో కోటి 30లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, బృందావన్ కాలనీలో 40లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**హబ్సిగూడ, మే 30 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని మధురా నగర్ లో కోటి 30 లక్షల భయంతో చేపట్టే సిసి రోడ్డు పనులు, బృందావన్ కాలనీలో 40లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ కక్కిరేణి చేతనతో కలిసి పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల అభివృద్ధికి శక్తివంతన లేకుండా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కార్పొరేటర్ కక్కిరేణి చేతన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధిలో భాగంగా నూతన రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ,త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు జరుగుతున్నప్పుడు ప్రజలకు ఇబ్బందికరంగా కలుగకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏ.ఈ. సాయికిరణ్, బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, బండి పద్మ, రంగరవి, హేమంత్ మూలే,శాంతికుమార్, సాదినేని గీత, కొండేరు స్రవంతి, జిల్లా శ్రీనివాస్, కొత్తపల్లి శ్రీనివాస్, హరిబాబు, బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ బి.వి చారి, కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, కాలనీ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

### షెడ్యూలు ప్రాంతాల నుండి..

# ఆదివాసీలను దూరం చేసే కుట్రలు

### 16వ రోజుకు చేరిన ఆదివాసి దీక్షలు




**చింతూరు, మే 30(నిఘా న్యూస్):** మన ఆదివాసి చట్టాలను జీవోలను రక్షించకపోతే జీవన మనుగడే కరువైపోతుందని, రోజుకో చట్టాన్ని రోజుకో జీవోని తొలగిస్తూ 5వ షెడ్యూల్ ప్రాంతం నుండి ఆదివాసులను దూరం చేయడానికి ప్రభుత్వాలు చేస్తున్న కుట్రగా పరిగణించాలని చింతూరు ఐటీడీఏ ఎదురుగా ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న 16వ రోజు దీక్షలో కూనవరం జడ్పిటిసి గుజ్జ విజయబాబు పాల్గొని తమ మద్దత్తు తెలిజేస్తూ ఆదివాసీ సమాజానికి పిలుపునిచ్చారు. 16వ రోజు దీక్షలను శ్యామల సుబ్బయ్య మాస్టారు ప్రారంభించారు. కూనవరం మండలం జగ్గవరం, అయ్యవారిగూడెం,కొండయిగూడెం,యూత్ పెద్దలు పాల్గొనగా యూత్ నాయకులు కరక రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆదివాసి నిరుద్యోగులు ఈ ప్రాంతంలో వేల సంఖ్యలో ఉన్నారని ఆదివాసి జేఏసీ చేస్తున్న ఈ దీక్షలకు ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని విజ్ఞప్తి చేశారు. యువతరం తలుసుకుంటే ఎంతటి ప్రభుత్వాలైనా దిగి రావాల్సిందేనని యువతరం ఆదివాసీ జేఏసీ చేస్తున్న రిలే నిరాహార దీక్షలలో పాల్గొని మన సత్త ఏంటో పాలకులకు తెలియజేయాలని యువతను కోరారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసి జెఏసి రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుంజా, చింతూరు డివిజన్ చైర్మన్ జల్లి నరేష్, మండల ప్రజా ప్రతినిధులు కట్టం లక్ష్మి, తెల్లం. నిరోషా, కరక.వెంకన్నబాబు, మడకం పూర్ణ, అలాగే వీఆర్పురం నాయక పోడు సంఘం నాయకులు వేటకాని.మల్లయ్య,సోడే కన్నయ్య, మడకం మల్లయ్య, మిరియాల రమేష్, నూపా శేఖర్, మడకం శివ, సోడే జోగారావు, సోడే వీరబాబు, పద్దం రాజు, మడకం నాగరాజు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రాజ్యసభ సభ్యులు కేవీపీని కలిసిన కాంగ్రెస్ నేతలు

**రామంతపూర్, మే 30 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య సలహాదారులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కెవిపి రామచంద్ర రావును మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం కలిశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడ బోయిన గిరిబాబు , ఉప్పల్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మురళి గౌడ్ , మాజీ యూత్ కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ వినోద్ ముదిరాజ్ తదితరులు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత పరిస్థితిపై చర్చించడం జరిగింది.

# పేదలకు వరంగా ఇందిరమ్మ ఇల్లు

### మంజూరు పత్రాన్ని అందజేసిన కాంగ్రెస్ నేతలు



**మహేశ్వరం, మే 30 (నిఘా న్యూస్):** ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పేదలకు వరం లాంటిదని తుక్కుగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకుడు ధనుంజయ్ బంటు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం తుక్కుగూడ మున్సిపాలిటీ 6వ వార్డ్ ఇమాంగుడలో రూపావత్ కవిత, మదరమోని రేణుకా ఇల్లు మార్కింగ్ ఇవ్వడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన పత్రాన్ని వార్డ్ ఆఫీసర్ తో కలిసి అర్హులైన పేద ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఇంటి నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సహాయంతో జల్ పల్లి మున్సిపాలిటీ ప్రజలు ఆనందంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారన్నారు.

# ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

### హాజరైన టీవీ హాస్యనటుడు ఆర్ఎస్ నంద




**హుజురాబాద్, మే 30(నిఘా న్యూస్):** వేసవిలో గత నెలరోజులుగా హుజురాబాద్ పురపాలక సంఘ ఆధ్వర్యములో స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానము నందు నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణా శిబిరము ముగింపు వేడుకలు శుక్రవారం అట్టహాసంగా జరిగాయి. హుజురాబాద్ పురపాలక సంఘ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అధ్యక్షతన జరిగిన ఇట్టి కార్యక్రమములో ప్రముఖ సాంస్కృతిక బుల్లితెర కళాకారుడు రాదండి సదానందం (ఆర్ఎస్ నంద) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీడా శిబిరము నందు పాల్గొన్న విద్యార్థులు, అతిథులు వారి అనుభవాలను పంచుకొని, ప్రతి విద్యార్థినీ విద్యార్థులు నేటి సమాజంలో ఎలాంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా సెల్ ఫోన్లకు అతుక్కు పోకుండా, పిల్లలను శారీరకంగాను మానసికంగాను ఉత్సాహవంతులుగా ప్రోత్సహించడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ప్రతి సంవత్సరము ఇదే మాదిరిగా మునిసిపాలిటీ, వాకర్స్ అసోసియేషన్ వేసవి క్రీడా శిక్షణా శిభిరములను నిర్వహించాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమములో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, నాయకులు కొలిపాక శ్రీనివాస్ , తాళ్ల పెల్లి శ్రీనివాస్, కొండ్ర నరేష్, డాక్టర్ వీణ, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరిప్రసాద్, సెక్రటరీ, సభ్యులు, హాకీ అసోసియేషన్ ప్రెసిడెంట్, కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయాన్ని మార్చడం పట్ల పావని హర్షం

**ఘట్‌కేసర్, మే 30 (నిఘా న్యూస్):** ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయాన్ని ఘట్కేసర్ ఎంపీడీవో కార్యాలయానికి మార్చడం పట్ల స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం మాజీ చైర్మన్ పావని మాజీ కొంతమంది కౌన్సిలర్లతో కలిసి నూతన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ పావని మాట్లాడుతూ ఘట్ కేసర్ గ్రామ పంచాయతీ పేరు చాలా పెద్దది. కానీ ఎంతో కాలం నుండి ఇరుకైన చిన్న గ్రామ పంచాయితీ కార్యాలయంగా పేరు మోసింది. పాలకులు, అధికారులు ఇరుకైన చిన్న చిన్న గదులలో పాలన సాగించలేక నానా అవస్థలు పడ్డారు. ఈ విషయం ప్రతి ఒక్కరికి తెలిసు కానీ ఇట్టి గ్రామపంచాయతీ విషయాన్ని గతంలో ఏ నాయకుడు పెద్దగా శ్రద్ధ చూపలేక పోయారు. ఆ పంచాయతీ ఇరుకైన గదిలలోనే పాలన కొనసాగింది. గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీ గా ఏర్పడిన తర్వాత చైర్మన్ గా పావని యాదవ్ పదవి బాధ్యతలను చేపట్టిన అనంతరం పంచాయతీ కార్యాలయం నుండి మున్సిపాలిటీ కార్యాలయంగా మారిన అదే చిన్న భవనములో పాలన సాగించాల్సి వచ్చింది. దీంతో ఈ కార్యాలయాన్ని పెద్ద భవనంలోకి మార్చాలని ఆలోచన చైర్మన్ పావనికి రావడము సంతోషకరమైన విషయం. దీంతో ఆమె అక్కడే ఆగకుండా ఇట్టి సమస్యను మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి దృష్టికి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్‌ల దృష్టికి తీసుకెళ్లడంతో వారు సానుకూలంగా స్పందించి, జిల్లా కలెక్టర్‌తో చర్చించగా కార్యాలయాన్ని మార్చాలని ఆదేశాలు జారీ చేయడంతో ప్రజలందరికీ అనుకూలంగా ఉండే ఘట్కేసర్ ఎంపిడిఓ కార్యాలయాన్ని మార్చడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ సుధీర్ రెడ్డికి, మేడ్చల్ జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ కు, జిల్లా కలెక్టర్ కు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మరుగున పడ్డ ఈ సమస్యను తీర్చుకున్నామని అనే సంతోషం వ్యక్తం చేసింది. మాకు సహకరించిన నాయకులకు



ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం నూతన మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, మాజీ వార్డు సభ్యులు బార్ల దేవేందర్, మాజీ బ్యాంకు డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నాగరాజు, డిసిసి కార్యదర్శి ఆంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరానగర్‌లోని భోలక్‌పూర్‌లో మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్వేత నిర్వహించిన ఎల్లమ్మ కళ్యాణంలో లీగల్ సెల్ టి,పి,సీసీ న్యాయవాది, కన్వీనర్ సయ్యద్ మొయినుద్దీన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

– ముషీరాబాద్, మే 30 (నిఘా న్యూస్):

## ప్రమాదంలో ఎమ్మెల్యే కారు ధ్వంసం



**నారాయణపేట, మే 30 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హైదరాబాద్ నుండి మహబూబ్ నగర్ వైపు వస్తుండగా షాద్ నగర్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఐ20 కారు వేగంగా వచ్చి మక్తల్ ఎమ్మెల్యే ఇన్నోవా కారును ఢీకొనడంతో ఎమ్మెల్యే కారు కొంత మేరకు ధ్వంసం కావడం జరిగింది. అయితే ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడం గమనారం.

## బాక్స్ డ్రైన్ పనులు పరిశీలించిన కార్పొరేటర్ శాంతి



**అల్వాల్, మే 30 (నిఘా న్యూస్):** అల్వాల్ డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి,అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్న వర్షాలు దృష్టిలో ఉంచుకొని ఈ బాక్స్ డ్రైన్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. నాణ్యత ప్రమాణాలు పాటించి సాధ్యమైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేస్తే కాలనీ వాసులకు వరద నీటి ముంపు సమస్య శాశ్వతంగా దూరమై పోతుందన్నారు. ఆ దిశగా మిగిలిన పనులను కూడా పూర్తి చేయాలని కార్పొరేటర్, అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డి ఈ ప్రశాంతి, ఏఈ వరుణ్ దేవ్, స్థానికులు యాదగిరి గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి అందజేసిన ఎమ్మెల్యే పద్మారావు



**సికింద్రాబాద్, మే 30 (నిఘా న్యూస్):** లాలాగూడ నివాసి వసంత, తుకారం గేట్ నివాసి మణెమ్మ లు అనారోగ్యంతో సతమతమవుతున్న దశలో సమాచారం అందుకున్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ బాధితులకు మూడు లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు వైద్యం భారంగా మారకూడదు అన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు అత్యవసర సందర్భాల్లో సీతాఫల్ మండీలోని తమ కార్యాలయాకి వచ్చి సమస్యలను వివరిస్తే సత్వరమే పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు.

# పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**శాంతి కమిటీ సమావేశంలో జిన్నారం సీఐ నయీముద్దీన్**




**నర్సాపూర్, మే30 (నిఘా న్యూస్):** పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిన్నారం సీఐ నయీముద్దీన్ అన్నారు. రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని శుక్రవారం హత్నూర పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిన్నారం సీఐ నయీముద్దీన్, హాజరైన మాట్లాడుతూ పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. పండుగను ప్రశాంతముగా జరుపుకోవడానికి పోలీస్ డిపార్ట్మెంట్ నుండి పూర్తి సహకారం ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని, అదేవిధంగా అన్య మతాల వారు పశువుల అక్రమ రవాణా కు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని పోలీస్ వారికి చేరవేయాలి గాని,వాళ్ళే వాహనాలను ఆపడం,చెక్ చేయడం లాంటివి చేస్తూ,శాంతి భద్రత లకు విఘాతం కలిగించే విధముగా ప్రవర్తిస్తే వారిపై చట్ట రీత్యా చర్యలు ఉంటాయన్నారు, అంతేగాక చట్ట ప్రకారముగా అందరూ నడుచుకోవాలని, పోలీస్ వారికి సహకరించాలన్నారు.

మత విద్వేషాలు రెచ్చగొట్టకూడదని ఏదైనా విశ్వసనీయ సమాచారం ఉంటే పోలీసు వారికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి ఎం ఏ హకీమ్ , దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేశం, హత్నూర మాజీ సర్పంచ్. వీరస్వామి గౌడ్, దౌల్తాబాద్ మాజీ వార్డ్ మెంబర్. గౌస్ పాషా, వహీద్ ఖాన్, మాజీ సర్పంచ్,డబ్బా కిష్టయ్య, అజీజ్ పాషా, వివిధ మత పెద్దలు, పార్టీల నాయకులు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.


# ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం



**వలిగొండ, మే 30(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంఘటిత ఆ సంఘటిత కార్మికులకు అండ సిఐటియు అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ అన్నారు. సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ముందు జెండావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ 1970లో ఏర్పడిన ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు ఏర్పడ్డనాటి నుండి నిరంతరం కార్మికులకు కోసం వాళ్ళ హక్కుల కోసం పోరాటాలు నిర్వహించి కార్మికుల పక్షాన నిలబడడం జరుగుతుందని అన్నారు. కార్మికుల పోరాడి సాధించుకున్న చట్టాలను అధికారంలో ఉన్న పాలకవర్గాలు చట్టాలను మారుస్తూ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా సిఐటియు చేసే పోరాటాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులు స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు మల్లేశం, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ మండల నాయకులు కొండ నరసింహ, ఉక్కుర్తి రాములు, ఎడవల్లి ఎల్లమయ్య, అమాలి కార్మిక సంఘం మండల అధ్యక్షులు జన్ని జంగయ్య, గాడి పెల్లి నరసింహ, వీరస్వామి, ఎల్లయ్య, తాళ్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెల్వర్తి ఆరోగ్య కేంద్రానికి స్వతంత్ర హెూదా కల్పించాలి

- ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి
- జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం



**వలిగొండ, మే 30 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు స్వతంత్ర హెూదా కల్పించాలని, ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.

శుక్రవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డిప్యూటీ డెమో అధికారి అంజయ్య కు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ 2006 సంవత్సరంలో ప్రారంభించిన వెల్వర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేటి వరకు గెజిటెడ్ హెూదా కల్పించలేక పోయారని దీంతో ఈ ఆసుపత్రికి వచ్చే రోగులుగాని, వివిధ సంతకాల కోసం వచ్చే ప్రజలు గాని వేములకొండ ఆసుపత్రిపై ఆధారపడవలసి వస్తుందని వెంటనే స్వతంత్ర హెూదా కల్పించాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా ఆస్పత్రిలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండే విధంగా కేటాయించినప్పటికీ కేవలం ఒక్కరు మాత్రమే ఆసుపత్రిలో డ్యూటీ నిర్వహిస్తున్నారని మరొక డాక్టర్ ను వలిగొండకు డిప్యూటేషన్ పై పంపించారన్నారు. గతంలో కూడా వేములకొండ, ఆత్మకూర్లకు ఇదే రకంగా డిప్యూటేషన్ లపై పంపించారు. పేరుకు మాత్రమే డాక్టర్లని వారిని వివిధ ఆస్పత్రుల చుట్టూ తిప్పుతున్నారని వెంటనే డిప్యూటేషన్లను రద్దుచేసి వెల్వర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్,సిహెచ్ఓ, సీనియర్ అసిస్టెంట్ పోస్టులతో పాటు స్వీపర్, నైట్ వాచ్మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే ప్రభుత్వం అధికారులు స్పందించి వెల్వర్తి ఆసుపత్రి సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కలుకూరి ముత్యాలు, వేముల అమరేందర్, నాయకులు వేముల నాగరాజు,మచ్చ భాస్కర్ తదితరులు ఉన్నారు.

## ఉప్పల్ హిల్స్‌లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



**ఉప్పల్, మే 30 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ పరిధిలోని ఉప్పల్ హిల్స్, శ్రీ సాయి కాలనీ అభివృద్ధి పనులకు రూ.90లక్షల నిధులు మంజూరయ్యాయి. దీంతో పాటు ఉప్పల్ డివిజన్‌లోని కాలనీలలో సీసీ రోడ్లు అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో, ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి డివిజన్ అభివృద్ధికి కావాల్సిన నిధులను తెప్పిస్తూ పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్‌లోని ఉప్పల్ హిల్స్, శ్రీ సాయి కాలనీ లో సీసీ రోడ్ నిర్మాణానికి రూ.90 లక్షల నిధుల మంజూరు అయ్యాయి. శుక్రవారం ఉప్పల్ హిల్స్, కురుమ నగర్, శ్రీ సాయి కాలనీ వాసులకు మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి అంద చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం నవీన్ యాదవ్, పి.రామచందర, గోవిందు, మహేందర్, అనిత, సుధాకర్ రెడ్డి, టి.విజయ సింగ్, సత్యనారాయణ చారి, అక్కు రవి,నాగరాజు, శ్రీనివాసు, నాగరాజు యాదవ్, వెంకటేష్, చందు, విమల్, హుస్సేన్ ఇతరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడ మార్కెట్ అభివృద్ధికి సహకరించండి



**ఉప్పల్, మే30 (నిఘా న్యూస్):** నూతనంగా ఎన్నుకోబడిన కుషాయి గూడ వెజిటేబుల్ మార్కెట్ నూతన కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డిని ఉప్పల్‌లోని వారి నివాసంలో కలిశారు. ఈ సందర్బంగా వారు మార్కెట్‌లో మౌలిక వసతుల కల్పనకు సహకరించవలసినదిగా కోరారు. ఈ సందర్బంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా నూతన కమిటీ సభ్యులను అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తూ ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. కుషాయిగూడ మార్కెట్ కమిటీ సభ్యులు తన దృష్టికి తీసుకొచ్చిన అభివృద్ధి పనులకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన కమిటీ సభ్యులు మార్కెట్ అభివృద్ధి తో పాటు వ్యాపారులకు ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యత గల కూరగాయలు అందుబాటు ధరలకు లభించేలా చూసుకోవాలని, ప్రజలకు సౌకర్య వంతంగా వసతుల కల్పనతో పాటు మార్కెట్ పరిసరాలను పరి రక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ధన్ పాల్ రెడ్డి, ఆకిటి శ్రీనివాస్ రెడ్డి, బెల్లం కృష్ణ, కె.రమేష్, ఎ.సుధాకర్, రాజి రెడ్డి, రవి, మహేష్, రవి నాయక్, నర్సిమ రెడ్డి, సందీప్ నూతన మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఛలో బోరిగంపై పోలీస్ నిఘా


**బోరిగాం వెళ్లకుండా మూడంచెల భద్రత**



**ముధోల్, మే 30 (నిఘా న్యూస్):** ముధోల్ మండలంలోని బోరిగాం గ్రామంలో ప్రభుత్వ స్థలంలో తొలగించిన బుద్ధ విగ్రహాన్ని పున ప్రతిష్టించాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం దళిత సంఘాల నాయకులు చలో బోరిగాంకు పిలుపునిచ్చారు. దీంతో ఛలో బోరిగాం కార్యక్రమంపై జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు బైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కూమార్, ఆడ్మిన్ అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రేడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. నిర్మల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు, బారీ సంఖ్యలో తరలివస్తారని సమాచారం మేరకు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం నుండే పోలిసుల హడావుడి మొదలైంది. బోరిగాం గ్రామంకు వేళ్ళే రోడ్డులో పై పోలిస్ పికెటింగ్‌లు, బారీ గేట్లులు ఏర్పాటు చేశారు. క్షుణంగా తనిఖీ చేసిన తర్వాత అటు వైపు వెళ్లేవారిని వదిలి పెడుతున్నారు. నిర్మల్ జిల్లా నుండి భద్రత కోసం సుమారు 150 మంది పోలీసులు వచ్చారు. ఇందులో సిఐలు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నారు. మహిళా పోలీస్‌లు కూడా అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఛలో బోరిగాం అడ్డుకునేందుకు పోలీసులు మూడు అంచేల భద్రతను ఏర్పాటు చేశారు. ఛలో బోరిగాం ఉత్కంఠ శుక్రవారం సాయంత్రం వరకు కొనసాగునుంది. పోలీసులు మాత్రం భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

## హత్య కేసును ఛేదించిన పోలీసులు

**నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింపు**



**తూప్రాన్, మే 30 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ ఇండస్ట్రీస్ లోని కిసాన్ ఇండస్ట్రీస్ ఎస్ ఎల్ ఎల్ సి పి కంపెనీలో బ్రతుకుతెరువు నిమిత్తం పనిచేస్తున్నటువంటి కేరళ రాష్ట్రానికి చెందిన నలీన్ అనే వ్యక్తిని బండ్లగూడ నరేష్ కుమార్ తాగిన మైకంలో గొడవలో కొట్టి వేయడంతో నలీన్ అనే వ్యక్తి కింద పడిపోవడంతో తలకు భారీ గాయం కావడంతో చనిపోయిన సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో రెండవ వ్యక్తి నరేష్ కుమార్ పరారీలో ఉండగా చాకచక్యంగా తూప్రాన్ సిఐ. రంగాకృష్ణ, మనోహరబాద్ సుభాష్ గౌడ్, పోలీస్ సిబ్బంది కలిసి పరారీలో ఉన్న దుండగుని సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకొని శుక్రవారం అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం జరిగింది. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ 24 గంటల్లో పరారీలో ఉన్న హంతకుని పట్టుకున్న సిఐ రంగాకృష్ణ, ఎస్ఐ సుభాష్ గౌడ్, పోలీస్ సిబ్బందిని అభినందించారు. నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామన్నారు.

## వైట్ గోల్డ్ షోరూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**తిరుపతి, మే 30 (నిఘా న్యూస్):** బంగారాన్ని నగదు రూపంలోకి మార్చుకోవాలనుకునే వారు వైట్ గోల్డ్ సంస్థను సంప్రదించాలని సంస్థ సేల్స్ హెడ్ మిథున్ శెట్టి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో మూడవ షోరూమ్ ను తిరుపతిలో ప్రారంభించారు. తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డులోని స్మార్ట్ బజార్ ఎదురుగా వైట్ గోల్డ్ సంస్థ కార్యాలయమును శుక్రవారం స్థానిక శాసన సభ్యులు అరణి శ్రీనివాసు ప్రారంభించారు.

## పేదలకు అండగా బీర్ల ఫౌండేషన్ : అనిత



**ఆలేరు, మే 30 (నిఘా న్యూస్):** ఆలేరు మండలం కొండ్లగూడ గ్రామానికి చెందిన ముద్దేపాక పద్మ యాకోబు కూతురు వివాహా నికి , అలివేలు వెంకటేష్ గౌడ్ కూతురు వివాహానికి కానుకగా అందజేసిన బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత. కార్యక్రమంలో ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దూసరి మురళీధర్ ,గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు : సీఐ రాజు వర్మ



**ఘట్‌కేసర్, మే 30 (నిఘా న్యూస్):** రియల్ ఎస్టేట్ వ్యాపారి శివారెడ్డిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు సిఐ రాజు వర్మ తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నారపల్లి బాబా నగర్ కు చెందిన చెరుకు శివారెడ్డి అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి పసుల మొగులయ్య (53) బతుకుదెరువు కోసం హైదరాబాద్ నగరంలోని రామంతపూర్ లో ప్రైవేటు హెటల్లో పనిచేస్తున్నాడు 2019 సంవత్సరంలో కొర్రెముల రెవెన్యూ పరిధిలోని ఏకశిలా వెంచర్ లో సర్వే నెంబర్ 740 /పి, 741/పి, 742/పి లలో ప్లాట్ నెంబర్ 127 పార్ట్ 100 గజాలు స్థలాన్ని చెరుకు శివారెడ్డి ద్వారా కాటుకూరి ప్రభాకర్ రెడ్డి అనే వ్యక్తి నుంచి మొగులయ్య కొనుగోలు చేశాడు. ఇటీవల ఏకశిలా వెంచర్ల ప్లాట్లు కాటుకూరి ప్రభాకర్ రెడ్డి అగ్రీ డాక్యుమెంట్లను సృష్టించి విక్రయించాడని, అతనిపై కేసు నమోదైనట్లు వివిధ పత్రికల్లో వచ్చిన కథనాన్ని తెలుసుకున్న మొగులయ్య వెంటనే నారపల్లి వచ్చి శివారెడ్డిని కలిసి నాకు తప్పుడు డాక్యుమెంట్లతో నాకు ప్లాటును ఇప్పించి నన్ను మోసం చేశావని అడగడంతో రెచ్చిపోయిన శివారెడ్డి మొగులయ్యను కులం పేరు పెట్టి తిడుతూ బెదిరించడంతో పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు చెరుకు శివారెడ్డి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజు వర్మ తెలిపారు.

## వరల్డ్ నో టొబాకో డే-25పై అవగాహన సదస్సు




**హైదరాబాద్, మే 30 (నిఘా న్యూస్):** పొగాకు వ్యసనం నుండి యువతను, సమాజాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి పిలుపునిచ్చారు. 'వరల్డ్ నో టొబాకో డే-2025' సందర్భంగా బ్లిస్ బర్గ్ ఫ్యూచర్ ఆఫ్ హెూప్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఓ హెూటల్‌లో జాతీయ స్థాయి ఆరోగ్య అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి ముఖ్య అతిథిగా, డాక్టర్ వినయ్ సరికొండ విశిష్ట అతిథిగా, పలువురు ప్రముఖ వైద్య నిపుణులు, సామాజిక వేత్తలు పాల్గొని పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్ సరికొండ, ఇంటలెక్చువల్ ఫోరం ఉపాధ్యక్షురాలు డాక్టర్ రమాదేవి, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ అడ్వైజర్ హేమంత్ బత్తుల, మేధావులు, సాఫ్ట్వేర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఏటా లక్షలాది మందిని పొట్టన పెట్టుకుంటున్న పొగాకు

### పొగాకు యువతను జీవితాంతం బంధించేస్తుంది

### పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా డా. జయచంద్ర




**హైదరాబాద్, మే 30 (నిఘా న్యూస్):** పొగాకు క్యాన్సర్‌కే కాదు, ఊపిరితిత్తులు, నోటి ఆరోగ్యానికి ముప్పు అని బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్స్ సీనియర్ ఇంటర్వె న్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ ఏ.జయచంద్ర అన్నారు. శు క్రవారం ఆయన మాట్లాడుతూ పొగాకు యువతను జీవితాంతం బంధించేస్తుందని అన్నారు. మే 31 ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన నినాదం 'అన్ మాస్కింగ్ ది అప్పీల్' దీని ద్వారా రుచికరమైన ఉత్పత్తులు, ఆకర్షణీయమైన ప్రకటనలతో పొగాకు పరిశ్రమ యువతను ఎలా లక్ష్యంగా చేస్తుందో బయట పెడుతోందన్నారు. దేశంలో 26 కోట్ల మంది పొగాకు వాడుతున్నారని, సంవత్సరానికి సుమారు 13 లక్షల మంది దీని వలన మరణిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి యువతను పొగాకు నుండి రక్షించాలన్నారు.

## కూరగాయాల మార్కెట్‌లో..

# మౌళిక వసతులు కల్పిస్తాం

### తిరుపతి ఎమ్మెల్యే ఆరణి హామీ




**తిరుపతి, మే 30 (నిఘా న్యూస్):** ఇందిరా ప్రియదర్శినీ కూరగాయల మార్కెట్‌లో వాటర్ ట్యాంక్ లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. మార్కెట్ లో మౌళిక సదుపాయాలను మరింత మెరుగు పరుస్తామని ఎమ్మెల్యే ఆరణి హామీ ఇచ్చారు. శుక్రవారం కూరగాయల మార్కెట్ లో ఏర్పాటు చేసిన రెండు వాటర్ ట్యాంక్‌లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. మార్కెట్ కు వచ్చే వారికి ముఖ్యంగా రైతులకు, కూలీలకు, కొనుగోలుదారులకు తాగునీటి సమస్య వాటర్ ట్యాంకుల ఏర్పాటుతో పరిష్కారమైందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. మార్కెట్ లో స్ట్రీట్ లైట్స్, టాయిలెట్ లను వీలైనంత త్వరగా ఏర్పాటు చేస్తామని, రోడ్లపై వ్యాపారం సాగిస్తున్న చిరువ్యాపారులకు షెడ్స్ ఏర్పాటు చేసే అంశం కార్పొరేషన్ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. వ్యాపారం ఎలా సాగుతోందని, కూరగాయల ధరలు ఏవిధంగా ఉన్నాయని వ్యాపారస్థులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు రాజారెడ్డి, కార్పోరేటర్ ఎస్ కే బాబు,అన్నారెడ్డి కృష్ణారెడ్డి, జానకిరామి రెడ్డి, దొరైరాజ్, విఆర్ వాసు, విఎస్ బాలాజీ, ఆకేపాటి సుభాషిణి, సుమన్ బాబు, ఆనంద్, వినోద్, వంశీ, మాధవరావు, లక్ష్మీపతి, హేమంత్, ఆది, సుధా, రాధ, బాలిశెట్టి కిషోర్, భాను తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ



**భువనగిరి, మే 30 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శు క్రవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి ఏవో జగన్ మోహన్ ప్రసాద్ కు మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తారీఖున ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి మరోచరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు. జార?ండ్ రాష్ట్రంలో ఇచ్చినట్లుగానే మన రాష్ట్రంలో 250 గజాల ఇంటి స్థలంతో పాటు ప్రతినెల 30 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బాకారం లావణ్య భువనగిరి మండల అధ్యక్షులు కొండాపురం శ్రీనివాస్ వలిగొండ మండల అధ్యక్షులు గాజుల యాదగిరి, రత్నపురం పద్మ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధ మల్ల శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి పొట్ట కిరణ్ రాష్ట్ర మహిళా కార్యదర్శి పిట్టల విజయలక్ష్మి సీనియర్ నాయకులు కొత్త రామచంధర్, గంగాధర్ సత్తయ్య, అల్లంపల్లి శంకరయ్య, ఏ స్వామి, రత్నం, యాదగిరి, కోళ్లపాక మైసయ్య, భూపతి రాములు, అల్లంపల్లి లక్ష్మయ్య, కానుకుంట్ల పుష్పలత, గంధ మల్ల గోపాలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ జట్టుపై జేసాప్ తిరుపతి జట్టు విజయం






### మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా కెప్టెన్ శ్రీనివాసులు

**తిరుపతి, మే 30 (నిఘా న్యూస్):** ఐపీఎల్‌ను తలపించే విధంగా నిర్వహించిన చిత్తూరు ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ (సిపిఎల్-1)లో భాగంగా నిర్వహించిన తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ జట్టు వర్సెస్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జేశాప్)తిరుపతి జట్టు ఫ్రెండ్లీ మ్యాచ్ లో జేశాప్ తిరుపతి జట్టు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ టీం పై 44 పరుగులు తేడాతో ఘన విజయం సాధించింది.మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న జేశాప్ తిరుపతి జట్టు నిర్ణీత 16 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 141 పరుగులు చేసింది.బ్యాటింగ్ లో కెప్టెన్ శ్రీనివాసులు 35(30) అమర్ శేఖర్ 27(10),సుబ్బు 22(15), గుర్రప్ప 19(19) పరుగులతో రాణించారు.బౌలింగ్ లో కెప్టెన్ నాగరాజు మాత్రమే రెండు వికెట్లు తీసుకున్నారు.142 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన మున్సిపల్ కార్పొరేషన్ జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 97/7 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. బ్యాటింగ్ లో వెంకటేష్ 25(23) శ్రీహరిబాబు 18(21) పరుగులు చేశారు.బౌలింగ్ లో కెప్టెన్ శ్రీనివాసులు,చిన్నబాబు చెరో రెండు వికెట్లు తీసుకోగా,సి.శ్రీనివాసులు, గుర్రప్ప చెరో ఒక వికెట్ తీసుకున్నారు.బ్యాటింగ్ లో 35 పరుగులు,బౌలింగ్ లో 2 వికెట్లు సాధించిన కెప్టెన్ శ్రీనివాసులు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కైవసం చేసుకున్నారు.దీంతో జేషాప్ తిరుపతి జట్టు మున్సిపల్ కార్పొరేషన్ జట్టుపై 44 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. కెప్టెన్ శ్రీనివాసులుకి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్,ఏపీఏ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్,సిడిసిఎ అధ్యక్షులు విజయ్ కుమార్(క్రికెట్ విజయ్)మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేశారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా క్రికెటర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిండు ప్రాణాన్ని కాపాడటంలో రక్తదానమే కీలకం

### కమాండెంట్ కెప్టెన్ రాజగోపాల్ జగదీష్




**రామచంద్రాపురం, మే 30 (నిఘా న్యూస్):** ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిండు ప్రాణాన్ని కాపాడటంలో రక్తదానమే కీలకపాత్ర పోషిస్తుందని ఎన్సిసి కమాండెంట్ కెప్టెన్ రాజగోపాల్ జగదీష్ ఆత్రే అన్నారు. రామచం ద్రాపురం మండలం సి.రామా పురంలోని వెరిటాస్ సైనిక పాఠశాల ఆవరణలో 11ఎయిర్ స్క్వాడ్రన్ (టెక్నికల్) ఎన్‌సీసీ తిరుపతి గ్రూప్ ప్రధాన కార్యా లయాల ఆధ్వర్యంలో కంబైన్డ్ వార్షిక శిక్షణ శిబిరంలో భాగంగా శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరం తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర రామనారాయణ రుయా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ డాక్టర్ హరిత ఆధ్వర్యంలో జరిగింది.ఈ శిబిరంలో ఎన్ సి సి క్యాండిట్లు 75 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు.ఈ సందర్భంలో డాక్టర్ హరిత మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడి రక్తం కోల్పోయిన వారికి బ్లడ్ బ్యాంక్ నుంచి దాతలు ఇచ్చిన రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడుతున్నామని చెప్పారు. తలసేమియాతో బాధపడే చిన్నారులకు ప్రతినెల రక్తం అందించాల్సిన పరిస్థితి ఉందని, వారికి కూడా బ్లడ్ బ్యాంక్ నుంచే ఇస్తున్నట్లు వివరించారు. రక్తం దానంగా ఇచ్చిన వారికి ఎలాంటి అనారోగ్య పరిస్థితులు రావని తెలిపారు. దాతలు అందించే రక్తం పలువురికి ప్రాణాపాయం నుంచి కాపాడటానికి ఉపయోగపడుతుంద ని పేర్కొన్నారు. ఎన్‌సిసి క్యాడెట్లు రక్తదానం చేసేందుకు అంగీకరించడం సమాజ సేవలో భాగమేనని వారిని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి గ్రూప్ కమాండెంట్ శిక్షణ అధికారి రాజశేఖర్, శ్రీనివాసులు. కార్యాలయ పర్యవేక్షకులు పి.సురేష్ కుమార్, ఎన్‌సిసి క్యాంపు పర్యవేక్షకులు కే గుణశేఖర్, ఏఎన్ఓలు, తిరుపతి రుయా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ స్టాఫ్ నర్స్ గోవిందమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ రఘు, టీం సభ్యులు,ఎన్ సి సి క్యాడెట్లు పాల్గొన్నారు.

## దోభి ఘాట్ ఈదమ్మ దేవాలయ అభివృద్ధికి నిధులు



**ముషీరాబాద్,30 మే (నిఘా న్యూస్)** గాంధీనగర్ డివిజన్ ధోభి ఘాట్ లో శ్రీ ఈదమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణంలో భాగంగా దొభి ఘాట్ బస్తివాసుల కోరిక మేరకు డివిజన్ కార్పొరేటర్ పావని దేవాలయం మొత్తానికి కావలిసిన నిధులను అందజేశారు. అనంతరం దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందచేయడం, ఆలయాల అభివృద్ధిలో భాగస్వాములం కావడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. శుక్రవారం ఆలయ నిర్మాణ పనులను బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్, బీజేపీ నేతలతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బిజెపి, ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ ఉమేష్, శ్రీకాంత్,సత్తి రెడ్డి,శివ కుమార్, ఆనంద్ బస్తివాసులు పాల్గొన్నారు.

## కేర్చిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

### డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన మాజీ సర్పంచ్



**వలిగొండ, మే 30(నిఘా న్యూస్):** వలిగొండ మండలం కేర్చిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని మాజీ సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ కు నీతి పత్రం అందజేశారు. మా గ్రామానికి సంవత్సరం క్రితం వరకు ఉదయం, సాయంత్రం వేళలో బస్సు సౌకర్యం ఉండేది. గత సంవత్సర కాలం నుండి మా ఊరికి బస్సు సౌకర్యం లేకపోవడంతో మా గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా స్కూల్‌కి వెళ్లాల్సిన బడి పిల్లలు వృద్ధులు మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో, మహిళలు ఫ్రీ బస్ సౌకర్యం అనుభవిస్తున్నారు. కానీ మా ఊరి గ్రామ మహిళల కి బస్సు సౌకర్యం లేకపోవడం దురదృష్టకరం అని అన్నారు. మా గ్రామానికి ప్రజా రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల మహిళలు, వృద్ధులు, పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని డిపో మేనేజర్ కి వినతిపత్రం అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో బి.జంగేయా, నర్సిమ్మ, చిన్నం అంజమ్మ, కే.అలివేల, లక్ష్మమ్మ, చంద్రకళ, గ్రామ యువ నాయకులు మద్దెల నిఖిల్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

### సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి




**కారేపల్లి, మే 30(నిఘా న్యూస్):** పెరెన్నిగల కంపెనీ విత్తనాలంటూ వాటిని బ్లాక్‌లో విక్రయాలు చేస్తే చర్యలు తప్పవని సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో కారేపల్లి మండలంలోని విత్తన డీలర్లు, షాపు యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సీఐ మాట్లాడుతూ షాపులో విక్రయాలు చేస్తున్న విత్తనాలకు సంబంధించి అన్ని ధృవీకరణ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విత్తనాలను ఎంఆర్పీ ధరకు మించి అమ్మకాలు సాగించవద్దన్నారు. గ్రామాల్లో అనధికారిక అమ్మకాల సమాచారం తెలిస్తే వెంటనే తెలియజేయాలని కోరారు. నిషేధిత బీటీ-3 విత్తనాలు అమ్మకాలు చేయవద్దని వాటితో పర్యావరణంతో పాటు మానవ మనుగడకు ముప్పు ఉంటుందన్నారు. టకోసెట్ కలుపు మందు అమ్మకాలు చేయవద్దని, అమ్మకాలు చేసిన వారిపై, దానిని వినియోగించిన రైతులపై కూడా కేసులు పెట్టటం జరుగుతుందని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎన్.రాజారాం, ఏవో బీ.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎసిపి శశాంక్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**సికింద్రాబాద్, 30 మే (నిఘా న్యూస్):** చిలకలగూడ ఎసిపి శశాంక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు యం యన్ కుమార్, పాపాసెట్, దుర్గయ్య వినోద్, రామాంజ నేయులు, చంద్రమోహన్ యాదవు, శంకర్ రావు, ప్రతాప్ కుమార్, అడ్వకేట్ నవకాంత్ అశోక్ కుమార్, బ్యాంక్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెపాల్ వద్ద చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసిన డిసిపి



**ఘట్‌కేసర్, మే 30 (నిఘా న్యూస్):** ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కె పాల్ బస్టాండ్ వద్ద ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ను శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగిందని ఘట్కేసర్ సీఐ పరుశురాం తెలిపారు. రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి సుధీర్ బాబు ఆదేశాల మేరకు రానున్న బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకొని కె పాల్ బస్టాండు దగ్గర ఈ చెక్ పోస్టును ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమార్కులు అక్రమంగా గోవులను తరలించే అవకాశం ఉంటుందని గోవులపై నిఘా పెట్టడం కోసం ఈ చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా డీసీపీ అరవింద్ బాబు, మల్కాజ్గిరి ఏసిపి చక్రపాణి మాట్లాడుతూ చెక్పోస్ట్ దగ్గర పాటించవలసిన జాగ్రత్తలు అక్రమార్కులను గుర్తించే జాగ్రత్తలను పోలీసులకు వారు వివరించారు.

## చర్లపల్లి డివిజన్‌కు నిధులు మంజూరు

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**చర్లపల్లి, మే 30 (నిఘా న్యూస్):** ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని మర్యాద పూర్వకంగా కలిసి చర్లపల్లి డివిజన్ స్మశాన వాటికకు ఐదు కోట్ల 50లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు వర్షాకాలాన్నీ దృష్టిలో ఉంచుకొని చర్లపల్లి డివిజన్‌కి నిధులు మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ త్వరలోనే పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ నాయకులు మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచు కోవాలి

### జిల్లా సిడబ్ల్యూసి చైర్మన్ వసుధ



**వరంగల్, మే 30 (నిఘా న్యూస్):** వరంగల్ లోని మై చాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మే 19 - 23 వరకు దేశాయిపేటలో సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. బాలుర కోసం అస్లీ చాంపియన్, బాలికల కోసం సూపర్ స్మార్ట్ శక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. సెంటినరీ బాప్టిస్ట్ చర్చి హాల్‌లో బాల బాలికలు సంరక్షణ అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సిడబ్ల్యూసి చైర్మన్ వసుధ మాట్లాడుతూ పిల్లలు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని ఆన్ లైన్ లో గేమ్స్ ఆడటం వలన ముఖ్యంగా బెట్టింగ్ ఆప్స్ గేమ్స్ ఆడటం వలన చాలా మోసాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మనోహర్ మాట్లాడారు. క్యాంప్ లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కార్పోరేటర్ సురేష్ జోషి, జన్ను అహరోన్, క్రాంతి, ఫౌండేషన్ నిర్వహకులు రత్న శ్రీ, సౌమ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నఖిలీ విత్తనాలను కట్టడి చేయండి

### వ్యవసాయ అధికారులకు బిజెపి వినతి



**మధిర, మే 30 (నిఘా న్యూస్):** రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించకుండా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు. ఈ మేరకు శుక్రవారం మధిర వ్యవసాయ అధికారికి బీజేపీ బృందం వినతి పత్రం అందించింది. ఈ సందర్భంగా ఏలూరు నాగేశ్వరావు మాట్లాడుతూ ఫర్టిలైజర్, సీడ్స్ షాపులను ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులు తనిఖీలు చేయాలని కోరారు. ఎవరైనా నకిలీ విత్తనాలు,ఎరువులు విక్రయిస్తే వ్యవసాయ అధికారులకు పోలీసులకు రైతులు సమాచారం అందించాలని రైతులకు సూచించారు. వానాకాలం సాగు కోసం ఫర్టిలైజర్, సీడ్స్ దుకాణాల్లో విత్తనాలు, ఎరువులు కొనేటప్పుడు రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్లును తీసుకోవాలని, విత్తనాల ప్యాకెట్లకు లేబుల్ ఉందా లేదా అని చెక్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం బిజెపి నాయకులు గడ్డం శ్రీహరి,కుంచం కృష్ణారావు, గుండా చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులతో వెల కట్టలేనిది నర్సుల సేవ

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు





**వరంగల్, మే 30 (నిఘా న్యూస్):** దుర్గాభాయి మహిళ శిశు వికాస కేంద్రం మడికొండ, ఉమ్మడి వరంగల్ జిల్లా నందు నర్సింగ్ విద్యార్థుల క్యాపింగ్ ఉత్సవము, నర్సింగ్ శిక్షణలో 100శాతం ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న నర్సింగ్ విద్యార్థులకు, బ్యూటిషన్ కోర్స్ పూర్తి చేస్తున్న వారికి మెమో లు అందజేసినందుకు సంతోషంగా ఉంది అన్నారు. మానవ సేవే మాధవ సేవ అనే విధంగా నర్సింగ్ విద్య పూర్తి చేసుకొని రేపు ఆసుపత్రిలో పనిచేసే అప్పుడు చిరునవ్వుతో రోగులను ఆహ్వానించి రోగాన్ని నయం చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రసాదించే చేతులకు చేసే చేతులు మిన్న అన్న ఆలోచనతో పని చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ కొత్తలోనే 7 వేల నర్సింగ్ ఉద్యోగాలు పొందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రం అందజేశారన్నారు. అలాగే మహిళా ప్రాంగణంలో ఉన్న రోడ్ల సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తూ కోటి మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. అలాగే నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన కొత్తలో చెప్పాను నా నియోజకవర్గానికి విద్యా, వైద్యం రైతుల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని చెప్పానన్నారు. అందులో భాగంగానే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు చదివే గురుకుల విద్యాలయాలలో వసతుల కోసం నాణ్యమైన పౌష్టికాహారం అదేవిధంగా విద్యార్థుల కోసం సుమారు 50 వేల రూపాయలు క్రీడా వస్తువులను పంపిణీ చేశానన్నారు. రోటరీ క్లబ్ ద్వారా విద్యార్థుల కోసం 15 లక్షల రూపాయల బంక్ బెడ్లను పర్వతగిరి, ఐనవోలు మండలాల కస్తూరి బాలికల పాఠశాలకు అందించానన్నారు. ఇలా ఒక్కొక్కటిగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం నా పిడిఎఫ్ నిధుల నుంచి సుమారు రెండు కోట్ల రూపాయలతో కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు, నిర్వహించమన్నారు. మీరు కుటుంబాలకు దూరంగా ఉండి శిక్షణ పూర్తి చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థి థాంక్స్ టు రేవంత్ అన్న అని మొబైల్ లో స్టేటస్ పెట్టుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ డి చంద్రకాంత్ రెడ్డి, జిల్లా మహిళా సంక్షేమ అధికారి జయశ్రీ , ఆర్‌జేడి ఝాన్సీ, డిఎమ్‌ఎచ్‌ఓ డాక్టర్ అప్పయ్యతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఆలేరు సిఐ ఎన్. కొండలరావు



**ఆలేరు, మే 30 (నిఘా న్యూస్):** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ కొండలరావు అన్నారు. ఆలేరు మండల కేంద్రంలోని శుక్రవారం అతిథి గృహం వద్ద ఎస్ హెచ్ ఓ కోమండ్ల రజనీకర్ రెడ్డితో కలిసి సైబర్ నేరాల పట్ల అక్కడున్న పలువురికి అవగాహన కల్పించారు. ఫోన్ యాప్ ల పేరుతో పలు రకాల మోసాలు జరుగుతున్నాయ ని నీకు లోన్లు వచ్చాయని బహుమతులు వచ్చాయని కరెంటు బిల్లు పే చేయాలి ఉందని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. ఆన్లైన్ గేమ్లకు దూరంగా ఉండాలని యువతకు సూచించారు. ఆన్లైన్ గేమ్ ఆడటం ద్వారా విద్యావంతులు సైతం మోసపోయి అప్పుల పాలై క్షణికావేశంలో ఆత్మహత్యలు పాల్పడ్డ సంఘటనలు ఉన్నాయని గతంలో జరిగిన పలు సంఘటనలను వివరించారు. భూ సమస్యల గురించి మాట్లాడుతూ భూ సంబంధిత సమస్యలు కూర్చొని మాట్లాడు కోవాలని గొడవలకు దిగి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. అనుమానితులు పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విలువైన వస్తువులు బంగారం ఆభరణాలు డబ్బులు లాకర్లలో భద్రపరచు కోవాలని తెలియజేశారు. ఆసాంఘిక శక్తుల పట్ల పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపుతుందన్నారు. మండల వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా మొబైల్ పెట్రోలింగ్ గస్తీ తిరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై ఉపేందర్రెడ్డి , స్థానిక పోలీసులు కిరణ్, చంద్రశేఖర్ మహిళా పోలీసులు, లావణ్య మల్లిక విజయలక్ష్మి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**చంద్రగిరి, మే 30 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రెటరీగా శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో నియమించడం జరిగింది. పాకాల మండల వై.ఎస్.ఆర్ సీపీ నేతలు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. నాపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కీటక జనిత వ్యాధులతో అప్రమత్తం

### కింగ్ కోటి క్లస్టర్ ఆరోగ్య అధికారి డాక్టర్ సాయిబాబ యాదవ్



**కింగ్‌కోటి, మే 30 (నిఘా న్యూస్):** గత వారం రోజుల నుండి విరివిగా వర్షాలు కురుస్తున్నాయి. కావున వర్షాలు కురవడంతో కీటక జనిత వ్యాధులు సంక్రమించే అవకాశాలు అధికంగా ఉంటాయని కింగ్ కోటి క్లస్టర్ సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయిబాబా యాదవ్ వెల్లడించారు. వర్షాలు కురుస్తున్న తరుణంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండవలసిన అవశ్యకత ఉందని సూచించారు. విధులలో నిర్లక్ష్యం వహించిన, సమయపాలన పాటించకపోయిన తగిన చర్యలు తప్పవని సూచించాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కింగ్ కోటి క్లస్టర్ పరిధిలోని ఇసామియా బజార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లతో, వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం కంటోన్మెంట్ క్లస్టర్ పరిధిలోని తిరుమలగిరి, పికెట్, బొల్లారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లతో, వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలను అనుసరించి వివరంగా అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలందరూ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగే విధంగా కృషి చేయాలన్నారు. ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని వెల్లడించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అన్ని సకాలంలో పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, పి. హెచ్. ఎన్. ఓ లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సహాయకులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డివిజన్ సమస్యలను పరిష్కరించండి

### జోనల్ కమిషనర్‌ను కోరిన కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్



**మల్కాజిగిరి, మే 30 (నిఘా న్యూస్):** మౌలాలికి సంబంధించి దీన దయాల్ నగర్ పైపులైను ఎప్పుడు పూర్తవుతుందని కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్ ప్రశ్నించారు. శుక్రవారం సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కార్పొరేటర్లు తమ డివిజన్ లలో ఎదుర్కొంటున్న సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకుని వచ్చారు. మౌలాలి కార్పొరేటర్ సునీత యాదవ్ మాట్లాడుతూ దీన్ దయాల్ నగర్, సంతోష్ మాత గుడి, సాయినాథపురం నుండి బండ చెరువు వరకు ఒక కొత్త బాక్స్ డ్రైన్ ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే సంబంధిత అధికారులకు ఈ ప్రతిపాదనని ప్రణాళిక చేయండి అని చెప్పారు. అదే విధంగా శానిటేషన్‌కి సంబంధించిన ఎస్ఎఫ్ఏ లు బాగా వృద్ధులు అయిపోతే వాళ్ల కుటుంబంలోని పిల్లలకే ఉద్యోగం ఇవ్వడం కాకుండా యువకులు పనిచేయగల సత్తా ఉన్న వాళ్లకి ఇవ్వాలని కార్పొరేటర్ కోరారు.

## జోనల్ కమిషనర్‌తో కార్పొరేటర్ల సమావేశం

### కార్పొరేటర్ల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని విజ్ఞప్తి




**అంబర్‌పేట, మే 30(నిఘా న్యూస్):** డివిజన్లలో నెలకొన్న పలు రకాల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అంబర్ పేట నియోజకవర్గం కార్పొరేటర్లు జిహెచ్ఎంసి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా వీధిదీపాల సమస్యను, పారిశుధ్య సమస్యలు, సి బీడీ పనులను వెంటనే పరిష్కరించాలని చెప్పారు. శుక్రవారం సికింద్రాబాద్ లోని జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో అధికారులు కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు. జోనల్ కమిషనర్ రవి కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి హాజరయ్యారు. అంబర్ పేట సర్కిల్ కార్పొరేటర్లు దూసరి లావణ్య గౌడ్, మహాలక్ష్మి గౌడ్, కన్నె ఉమా యాదవ్, వై. అమృత, బి. పద్మ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు జోనల్ కమిషనర్ ఆదేశించారు. పారిశుధ్య సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. రాబోవు వర్షాకాలాన్ని పురస్కరించుకొని అందరూ అప్రమంతంగా ఉండాలని చెప్పారు. వీధి దీపాల మరమత్తులను సక్రమంగా చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిసి మారుతి దివాకర్, ఎస్ ఈ ఆశాలత, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యోగతో మానసిక శారీరక ఆరోగ్యం : డా.శైలజ



**అల్వాల్, మే30 (నిఘా న్యూస్):** యోగ సాధన వల్ల మానసిక,శారీరక ఆరోగ్యాన్ని పొందవచ్చునని అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శైలజ అన్నారు. శుక్రవారం అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టెంపుల్ అల్వాల్లో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో యోగపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధి కారి డాక్టర్ శైలజ మాట్లాడుతూ.. ప్రతి రోజు యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి, ఆందోళన తగ్గిపోయి ఆరోగ్యకరంగా, ఆనందంగా ఉంటారని తెలిపారు. భావి తరాల వారికి యోగ అవశ్యకత, ప్రాధాన్యత తెలియజేయడానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం 25 రోజుల పాటు యోగ పై అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె తెలిపా రు. వచ్చే నెల జూన్ లో 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వ హిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనగ్, రేణుక, రాధిక, అనురాధ, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో ఆగమైన ఆటో డ్రైవర్ల బతుకులు

### బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వినయ్ భాస్కర్



**వరంగల్, మే 30 (నిఘా న్యూస్):** భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్మిక విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్మిక మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం హనుమకొండ బస్టాండ్ వద్ద ఉన్న శ్రీ రుద్రమదేవి ఆటో స్టాండ్‌ను సందర్శించారు. ఆటో స్టాండ్ పరిసర ప్రాంతాలు దుర్గంధం, మురికి నీరుతో నిండిపోవడంతో ఆర్టీసీ ఆర్ఎంవో తో మాట్లాడి ఆటోస్టాండ్ వద్ద మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులతో మాట్లాడి వారి స్థితిగతులు తెలుసుకున్నారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ18 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పొట్టకొట్టింది సంక్షేమ పథకాల అమలుకు మేము వ్యతిరేకం కాదు.కానీ మా ఆటో కార్మికుల జీవనోపాధిని సంగతి ప్రభుత్వం మరిచింది. ఎన్నికల హామీల్లో భాగంగా ఆటో కార్మికులకు ఇస్తామన్న 12వేల భృతిని ఇవ్వాల్సిందే కార్మిక మాసోత్సవాల్లో భాగంగా ఆటో కార్మికుల స్థితిగతులను అధ్యయనం చేశాం.వారి కుటుంబం గడవడం ఇబ్బంది అవుతోంది 18 నెలల కాలంలో దాదాపు 100 మందికిపైగా ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆత్మహత్యలు చేసుకున్న ఆటో కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి గత బీఆర్ఎస్ హయాంలో రైల్వే స్టేషన్లలో ఆటో అడ్డాలు ఉండేవి. రైల్వే అధికారులు ఎటువంటి నగదు వసూలు చేసే వారు కాదు. ఇప్పుడు ఆటో కార్మికుల వద్ద నగదు వసూలు న్యాయం కాదు ఆటో కార్మికులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది కార్యక్రమంలో ఆటో కార్మిక యూనియన్ నాయకులు రవీందర్ రెడ్డి, సంజీవ, బాబు, శ్రీధర్ రెడ్డి, జయరాం, కుమార్, రమేష్, రాజయ్య, అనిల్, నవీన్, మొగిలి, సాంబయ్య, దేవేందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి



**మోత్కూరు, మే 30 (నిఘా న్యూస్):** మోత్కూర్ పట్టణంలోని పాత బస్టాండ్ వైన్ షాప్ వెనక గల్లీలో శుక్రవారం ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఏడు గురిని అదుపులోకి తీసుకుని, 8సెల్ ఫోన్లు, రూ.32వేలు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ప్రొబేషనరీ ఎస్సై నోయెల్ రాజ్ తెలిపారు. అందులో ఒకరు పరారీలో ఉన్నట్లు సమాచారం.

# మానసిక వత్తిడులను జయించే ప్రక్రియ యోగ



- ఎంపీడీవో శ్రీనివాస్ నాయక్
- పిహెచ్సి వైద్యులు డాక్టర్ నజీర్

**బెల్లంకొండ, మే30 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో మండల అభివృద్ధి శాఖ కార్యాలయంలో డాక్టర్ నజీర్ పి.హెచ్.సి వైద్యాధికారి శ్రీనివాస్ నాయక్ ఎంపీడీవో ఆధ్వర్యంలో శుక్రవారం యోగ ఆంధ్ర లో భాగంగా ఆరోగ్యశాఖ సిబ్బందికి యోగా ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ అందరూ యోగ చేయాలని యోగేంద్ర యాప్‌లో బెల్లంకొండ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల నందు పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.రోజుకొక డిపార్ట్మెంట్ వారీగా ఆయుష్ శాఖ ద్వారా యోగా ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. డాక్టర్ల నజీర్ మాట్లాడుతూ యోగాను తమ నిత్యజీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని యోగా అనునది మన మాతృదేశం సాధనమని తెలిపారు.ఆయుష్ శాఖ ద్వారా తమ సిబ్బందికి యోగా శిక్షణ ఇవ్వడం చాలా సంతోషమని వారు వారి గ్రామంలో ప్రజలకు యోగా నేర్పించాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సచివాలయంలో ఉన్న ప్రతి ఒక్కరికి యోగా ట్రైనర్ల శిక్షణ ఇస్తూ గ్రామాల్లో ఈ నెల రోజులపాటు నిర్వహించుచున్న డైలీ యాక్టివిటీస్ లో భాగంగా రోజువారి కార్యక్రమం నిర్వహించవలసి ఉంటుందని వివరించారు. ఈ ప్రయత్నంలో భాగంగా ఆరోగ్యశాఖ పిహెచ్సి సిబ్బంది సునీత పార్వతి సాంబశివరావు కోటేశ్వరరావు ఎమ్మెల్ హెచ్ పి లకు మధులత సోమిలివై ఏఎన్ఎం లకు అంజలి కోటేశ్వరి ఫాతిమా కామేశ్వరి విజయలక్ష్మి దానమ్మ బాజీ ఉమామహేశ్వరి ఆశాలకు ఫీల్డ్ సిబ్బందికి మండల కార్యాలయం నందు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి ముఖ్యఅతిథిగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి వెంకటగిరి రెడ్డి, యోగా టీచర్లు భూక్య హనుమంతరావు నాయక్ కోటేశ్వరమ్మ వెంకట్ రెడ్డి సాయి వెంకటరామయ్య పాల్గొన్నారు.

## కొత్తదనం కోసం ...
# యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దు



**మధిర సివిల్ జడ్జి ఎన్. ప్రశాంతి**

**ఎర్రపాలెం, మే 30 (నిఘా న్యూస్):** యువత మాదక ద్రవ్యాలకు, మద్యపానానికి దూరంగా ఉండాలని వాటికి బానిసగా మారితే జీవితం నాశనమవుతుందని మధిర సీనియర్ సివిల్ జడ్జి అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎన్ ప్రశాంతి హెచ్చరించారు.శుక్రవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర ప్రారంభోత్సవ సభ మండల పరిధి జమలాపురంలో మద్దాల ప్రభాకర్ రావు అధ్యక్షతన జరిగింది.ఈ సభలో పాల్గొన్న జడ్జి ఎన్ ప్రశాంతి మాట్లాడుతూ,డ్రగ్స్?పై నిషేధం ఉన్నా విచ్చలవిడిగా వాడి చాలా మంది అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలు వాడినపుడు ఉపశమనంగా ఉన్నా,తరవాత వాటి పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. యువత కొత్తదనం కోసం చూస్తూ.. వీటికి బానిసలవుతున్నారని తెలిపారు. ఈ మత్తు పదార్థాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర అభినందించ దగిన విషయం అన్నారు. అంతకుముందు జండా ఊపి సైకిల్ యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం ఎస్ ఐ రమేష్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్, చింతల రమేష్, డాక్టర్ ప్రశాంత్, దిరిశాల జగన్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో ధైర్యాన్ని కలిగించటానికే పోలీసుల కవాతు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్, మే 30 (నిఘా న్యూస్):** ప్రజలకు ధైర్యాన్ని కలిగించాటానికే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహిస్తున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. శుక్రవారం హన్మకొండ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొన్ని జెండా ఊపి ఈ కవాతు ప్రారంభించారు. హన్మకొండ బస్టాండ్, బ్రాహ్మణ వాడ, అలంకార్ జంక్షన్, హన్మకొండ చౌరస్తా మీదుగా అశోక జంక్షన్ వరకు ఈ కవాతు కొనసాగినది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర హెూం శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం వరంగల్ పోలీస్ కమిషనరరేట్ పరిధిలో ఏడు రోజుల పాటు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కవాతు నిర్వహించడం జరుగుతుందని. ఈ కవాతు ముఖ్య ఉద్దేశం ఎలాంటి అల్లర్లు, మత ఘర్షణ లు తలెత్తిన తక్షణమే స్పందించి స్థానిక పోలీసులకు సహకారం అందిస్తూ ప్రజలకు ప్రజలకు శాంతి భద్రతలపై భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ కవాతు నిర్వహిస్తున్నట్లుగా పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఆర్. ఏ.ఎఫ్ డిప్యూటీ కామాండెంట్ సరస్వతి, హన్మకొండ ఏసీపీ నర్సింరావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఇన్స్ స్పెక్టర్లు సతీష్, రవికుమార్, సత్యనారాయణ రెడ్డితో పాటు ట్రాఫిక్, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బాస్ రాష్ట్ర కార్యదర్శి వాసుకు ఘన సన్మానం



**తిరుపతి, మే 30(నిఘా న్యూస్):** భారతీయ అంబేద్కర్ సేన (బాస్) రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన మల్లారపు వాసును బాస్ విస్తాపక అధ్యక్షులు శివ ప్రసాద్ ఆధ్వర్యంలో బాస్ సభ్యులు మిత్రబృందం అందరూ కలిసి ఘనంగా సన్మానించి శుభాభినందనలు తెలిపారు. మదనపల్లి పట్టణంలోని రాజ్ భవన్ ఫంక్షన్ హాల్" నందు జరిగిన భారతీయ అంబేద్కర్ సేన (బాస్) రాయలసీమ ప్రతినిధుల సమావేశంలో తిరుపతి జిల్లా చంద్రగిరికి మల్లారపు వాసును రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకోవడమైనది. భారతీయ సేవ (బాస్) వ్యవస్థాపకులు పిటిఎం శివ ప్రసాద్ నియామక పత్రాన్ని అందజేశారని ఆ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కేంద్ర కమిటీ తరపున మీకు శుభాకాంక్షలు తెలియచేశారు. బాస్ కేంద్ర,రాష్ట్ర కమిటీల సూచనల మేరకు పూలే-పెరి యార్- అంబేద్కర్ ఆశయాల సాధనకు మీరు పనిచేయాల్సి ఉంటుంది.ఈ సంవత్సరం కాలంలో మీ పని విధానం ఆధారంగా,తదుపరి కమటీలో మీకు తగిన ప్రాధాన్యం ఇవ్వబడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా బాస్ రాష్ట్ర కార్యదర్శి వాసు మాట్లాడుతూ మండల పరిధిలో అలాగే నియోజకవర్గంలో చేసిన సేవలను గుర్తించి, నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చినందుకు అందుకు కారకులైన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాస్ సభ్యులు అలాగే వాసు మిత్రబృందం స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# విత్తన షాపులను తనిఖీ చేసిన అధికారులు

**కారేపల్లి, మే 30(నిఘా న్యూస్):** కారేపల్లి మండలంలోని విత్తన షాపులను టాస్క్ పోర్స్ టీమ్ శుక్రవారం తనిఖీ చేసింది. కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం, ఏవో బీ.అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో టాస్‌ఫోర్స్ విత్తనషాపులను క్షుణంగా తనిఖీలు చేశారు. దుకాణాలలో విత్తనాల స్టాక్, అమ్మకాలు, కొనుగోలు రిజిస్టర్లను తనిఖీ చేసారు. అనుమతి లేని విత్తనాలను దుకాణాలలో ఉంచటం, అమ్మకాలు చేయటం చేస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దుకాణాల వద్దనే విత్తనాలు అమ్మకాలు చేయాలని, గ్రామాలలో విత్తన ప్యాకెట్లు నిల్వ చేసి అమ్మకాలు సాగించవద్దన్నారు. ప్రతి అమ్మకానికి తప్పని సరిగా బిల్లు ఇవ్వాలన్నారు. విత్తనాలు స్టాక్‌ను బోర్డుపై సూచించాలని ఆదేశించారు.

# నందవరంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి




**కొలిమిగుండ్ల, మే 30 (నిఘా న్యూస్):** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. గ్రామానికి చేరుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి స్థానిక టిడిపి నాయకులు పి.వి.కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం చౌడేశ్వరి దేవి అమ్మవారి గుడి వెనక భాగాన నూతనంగా నిర్మించబోతున్న కళ్యాణ మండపం భవన నిర్మాణానికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం 60 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో కంటే కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి బిసి జనార్దన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకుడు పి.వి. కుమార్ రెడ్డి, వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్ రెడ్డి, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ అఫ్ షాన్ సేవలు అభినందనీయం

**ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.వి శ్రీనివాస్ రావు**



**గోల్కొండ, మే 30 (నిఘా న్యూస్):** నగరంలోని గోల్కొండ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి వైద్య నిపుణులుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అఫ్ షాన్ తో, పాటు నర్సింగ్ సూపరింటెండెంట్ మల్లీశ్వరి పదవి విరమణ పొందడంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.వి శ్రీనివాసరావు అధ్యక్షతన పదవి విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పీ.వీ శ్రీనివాసరావు. పదవి విరమణ పొందిన వారికి పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు వారు అందరితో సమన్వయంగా ఉండేవారని తెలిపారు. సన్మానించిన వారిలో ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో యువ రైతు మృతి



**కారేపల్లి, మే 30 (నిఘా న్యూస్):** గుండెపోటుతో యువ రైతు మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం మంగళి తండాలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళితండాకు చెందిన పిల్లలమర్రి వెంకటేష్(35) శుక్రవారం గ్రామస్తులతో వ్యవసాయంపై చర్చించిన వెంకటేశ్ చాతిలో నొప్పి వస్తుందని, కడుపులో గ్యాస్ వల్ల ఇలా వస్తుందని ఇంటికి వెళ్ళి మంచంపై పడుకున్నాడు. పడుకున్న వెంకటేశ్ ఎంతకి లేవక పోవటంతో భార్య ఉమ తట్టి లేపే ప్రయత్నం చేసింది. వెంకటేష్ నుండి ఎలాంటి స్పందన లేక పోవటంతో కుటుంబ సభ్యులకు తెలిపి ఆసుపత్రికి తీసుకవెళ్లే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. మృతునికి భార్య ఉమా, ఇద్దరు కుమార్తెలు కీర్తన, అనదిత, ఒక కుమారుడు నిశాంత్ ఉన్నా. అందరితో కలుపుగోలుగా ఉంటూ ఆదర్శరైతుకు పేరుతెచ్చుకున్న వెంకటేశ్ మృతితో గ్రామంలో విషాధచ్చాయలు నెలకొన్నాయి.

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందజేసిన ఎమ్మెల్యే



**డోర్నకల్, మే 30 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేయటం సంతోషకరమని లబ్ధిదారులు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్.రామచంద్రు నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కేంద్రంలోని బిషప్ అజరయ్య ఫంక్షన్ హాల్ లో పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బూర్గుపాడు గ్రామస్తులకు ఇండ్ల మంజూరు పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దబ్బ శ్రీను నందిగామ రామ్రెడ్డి రెడ్డెబోయిన సురేష్ సోమనబోయిన నరసింహారావు నల్ల సురేష్ సత్యం గోపిరెడ్డి సందీప్ అనంతరెడ్డి సైదులు రాంబాబు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ


**ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్**



**డోర్నకల్, మే 30 (నిఘా న్యూస్):** ప్రజా పాలన సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అన్నారు, శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని బిషప్ ఫంక్షన్ హాల్‌లో కళ్యాణ లక్ష్మి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 25కళ్యాణ లక్ష్మి చెక్కులు, మండలంలోని 26 గ్రామాలకు ఇండ్ల పట్టాలు అందజేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎంపీడీవో శ్రీనివాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ సుమేర్చంట్ జైన్ గంగాధర్ మహిళలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతకానికి పొట్టేళ్ళు బలి

**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని గ్రామస్తుల మండిపాటు**



**బెల్లంకొండ, మే30 (నిఘా న్యూస్):** మేకలు పోటెళ్ళు కాసుకుంటూ కుటుంబ బాధ్యతలను తన భుజాలపై మోసుకుంటూ జీవనాన్ని గడుపుతున్న 'సుభాని' దినచర్యలో భాగంగా తన పొట్టేళ్లను మేత కోసం తీసుకువెళ్లారు. అయితే బెల్లంకొండ విద్యుత్ 33కెవి, 11కెవి సబ్ స్టేషన్ ఎర్త్ ఫెల్ అవడంతో సమీపంలో ఉన్న మోహనరావు పొలం గట్టున మేత కోసం వెళ్లిన పోటెళ్ళు కరెంట్ షాక్ తగిలి మృత్యువాత పడ్డాయి. పొలంలో ఇనుప కంచెలకు తగలడంతో ఒక పొట్టేలు అక్కడికక్కడే మృతి చెందాగా అదే స్థానంలో తను లేదా మను షులు ఎవరైనా ఉంటే మరణం తథ్యం అని ఆవేదన వెక్తంచేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఇది విద్యుత్ అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యం అని మండి పడుతున్నారు. పోటెల్ల యాజమని సుభానికి సత్వర న్యాయం చైయాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్న స్థానికులు.

# తాటి చెట్టుపై నుంచి పడిన వ్యకి మృతి



**వలిగొండ, మే 30(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెల్వర్తి గ్రామానికి కి చెందిన కొమ్మగోని వెంకటేష్ (47) ప్రతి రోజూ లాగే తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడి మృతి చెందాడు. ఇతనిని 108 అంబులెన్స్‌లో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## ఛలో బోరిగాంకు దళిత సంఘాల పిలుపు

### శాంతి భద్రతల కోసం గ్రామంలో ఎస్పీ జానకి షర్మిల మకాం

**ముధోల్, మే 30 (నిఘా న్యూస్):** ముధోల్ మండలంలోని బోరిగాం గ్రామంలో శుక్రవారం ఎస్పీ జానకి షర్మిల మకాం వేశారు. బుద్ధ విగ్రహం ప్రతిష్టాపన కోసం శుక్రవారం దళిత సంఘాల నాయకులు ఛలో బోరిగాంకు పిలుపునివ్వటంతో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. పోలీసు బందోబస్తు ను ఎప్పటికప్పుడు అడిషనల్ ఎస్పీ అవినాష్ కూమార్, ఉపేందర్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. అయినప్పటికీ సమస్య సున్నితంమైంది కావటంతో ఎస్పీ బోరిగాం గ్రామంలో ఉండి భద్రతను స్వయంగా పర్యవేక్షింస్తున్నారు.

## జూన్ 6వ తేదీ నుండి 19వరకు బడిబాట

### ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్



**తూప్రాన్, మే 30 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చేనెల 6నుండి 19వరకు బడిబాట కార్యక్రమం ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుందని తూప్రాన్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతి దృష్టిలో పెట్టుకొని విద్యకు పెద్దపీట వేయడం జరిగిందని, ఒక్కొక్క రోజు ఒక్కొక్క వార్డును ఎంపిక చేసుకొని బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తనతోపాటు బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిత, జ్యోతి, దుర్గ తదితరులు పాల్గొంటారన్నారు.

## మహిళ మెడలోంచి పుస్తెలతాడు చోరీ



**ఉప్పల్, మే 30 (నిఘా న్యూస్):** బ్యాంగిల్ స్టోర్‌లో గాజుల కొనడానికి వచ్చినట్టు నటించిన ఇద్దరు మహిళలు షాపు యజమాని దృష్టి మళ్లించి మెడలోని మూడు తులాల బంగారం పుస్తెలతాడును సత్కరించుపోయిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై కోటేశ్వర రావు తెలిపిన వివరాల ప్రకారం.. విజయపురి కాలనీ సాయిబాబా టెంపుల్ వద్ద బాకారం సంధ్య వర్ష బ్యాంగిల్ స్టోర్ ఎనిమిది సంవత్సరాలుగా నిర్వహిస్తుంది. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ఇద్దరు మహిళలు షాప్‌లోకి వచ్చి వివిధ రకాల మోడల్ గాజులను చూపించమని అడిగారు. వివిధ రకాల బ్యాంగిల్స్‌ను చూపిస్తున్న సంధ్యను బురిడీ కొట్టి మెడలోని మూడు తులాల బంగారు పుస్తెలతాడును గుంజుకొని అక్కడికి పరారయ్యారు. బ్యాంగిల్ స్టోర్‌కు వచ్చిన మహిళల సంబంధించిన వివరాలు సేకరిస్తూ అందుకు సంబంధించిన సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. ఈ మేరకు సంధ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బక్రీద్ సందర్భంగా గోవధ, రవాణాపై నిషేధం

### కాచిగూడ ఏసిపి వై. హరీష్ కుమార్



**అంబర్‌పేట, మే 30(నిఘా న్యూస్):** బక్రీద్ పండగ సందర్భంగా పురస్కరించుకొని గోవులను, ఒంటెలను వధించడం, వాటిని రవాణా చేయడం పూర్తిగా నిషేధమని కాచిగూడ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వై.హరీష్ కుమార్ అన్నారు. శుక్రవారం కాచిగూడ లోని కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ నగర పోలీస్ కమిషనర్ సివి.ఆనంద్ ఆదేశాల మేరకు రాబోవు బక్రీద్ ను పురస్కరించుకొని అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాచిగూడ డివిజన్ పరిధిలోని అంబర్ పేట, కాచిగూడ పోలీస్ స్టేషన్ల పరిధిలో శాంతి సంఘాల సమావేశాలను ఏర్పాటు చేసి విధివిధానాలను తెలియజేశామని పేర్కొన్నారు. బక్రీద్ పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని చెప్పారు. గోవులను తరలించకుండా ఉండేందుకు సబ్ డివిజన్ పరిధిలో రెండు చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విశాల్ వద్ద, గోల్నాక కొత్త బ్రిడ్జి వద్ద చెక్ పోస్టులు పెట్టామని, 24 గంటలపాటు పోలీస్ సిబ్బంది ఇక్కడ విధుల్లో ఉండి అనుమానిత వాహనాలను తనిఖీ చేస్తారని తెలిపారు. అలాగే ప్రతి చెక్ పోస్టు వద్ద వెటర్నరీ డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, వారు ఆవుల రవాణాను తనిఖీ చేసి వాటి వయస్సును నిర్ధారిస్తారని ఏసిపి వెల్లడించారు. అదేవిధంగా ఎవరైనా సరే రెచ్చగొట్టే పోస్టులు పెట్టడం, వాటిని వైరల్ చేయడం కూడా నిషేదమని తెలిపారు. ఏదైనా ఒక పోస్టు వాట్సాప్ గ్రూపులో వస్తే వెంటనే దానిని ఫార్వర్డ్ చేయరాదన్నారు. వివాదాస్పద పోస్టులను ఫార్వర్డ్ చేసే ముందు ఒకసారి ఆలోచించాలని సూచించారు. వివాదాస్పద పోస్టులు చేసే వారిపై చర్యలు తప్పన్నారు. ఏరియాలో పోలీసు పెట్రోలింగ్ కూడా పెంచామన్నారు. ఎక్కడైనా ఎలాంటి అనుకోని సంఘటనలు జరిగినా వెంటనే పౌరులు దగ్గరలో ఉన్న పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేయాలని లేదా 100కుగానీ, బక్రీద్ కంట్రోల్ రూమ్ సెల్:8712661155 కు సమాచారం ఇవ్వాలని ఏసిపి కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

# నల్లకుంటలో అవధూత

**• వృద్ధురాలిని దర్శించుకుంటే సమస్యలు తీరుతాయంట • మూఢ నమ్మకంగా కొట్టి పారేస్తున్న హేతువాదులు**



**నల్లకుంట, మే 30(నిఘా న్యూస్):** నల్లకుంట శంకర్ మఠం దేవాలయం పక్కన ఉన్న ఫుట్ పాత్ ఆ వృద్ధురాలి నివాసం. ఎర్రటి ఎండలో జోరు వానలో సైతం ఆమె అక్కడే ఉంటుంది. గత 30 ఏళ్లుగా ఫుట్ పాత్ నే నివాసంగా చేసుకుని జీవనం సాగిస్తున్న ఆమెను భక్తులు అవధూతగా కొలుస్తుంటారు. ఆమె మొహం చూస్తే, ఆమెను దర్శించుకుంటే తమకు అంతా మంచి జరుగుతుందని, తమకున్న సమస్యలు తీరుతాయని భక్తుల నమ్మకం. దీంతో హైదరాబాద్ నగరం నుండే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి ఆమె దర్శనం కోసం భక్తులు శంకరమఠం ప్రాంతానికి వస్తున్నారు.

దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్లకుంట శంకర మఠం మార్కెట్ ప్రాంతానికి చెందిన ఎమ్మెస్ లక్ష్మి (75) గతంలో ఆర్టీసీలో ఉద్యోగం చేసేది. దేవుడిపై అపారమైన భక్తి కలిగిన లక్ష్మి 30 ఏళ్ల క్రితం ఇంటి నుంచి బయటకు వచ్చి శంకర్ మఠం ప్రాంతంలోని ఫుట్ పాత్ పై ఉంటుంది. ముందు శంకర్ మఠం దేవాలయం పక్కన ఉండే లక్ష్మి ఆ తర్వాత దేవాలయానికి కొద్ది దూరంలో ఉన్న డ్రై క్లీనింగ్ షాపు పక్కన ఫుట్ పాత్ పైకి తన మాకం మార్చింది. ప్రస్తుతం డ్రై క్లీన్ షాపుకు ఎదురుగా ఉన్న సిద్ధార్థ హెూటల్ పక్కన ఉన్న ఫుట్ పాత్ పైననే ఆమె ఉంటుంది. అన్నమంటే ఎరుగని లక్ష్మి తన వద్దకు వచ్చి భక్తులు ఇచ్చే నీళ్లు, కాఫీ తాగుతూ, పండ్లు తింటూ జీవనం సాగిస్తుంది. లక్ష్మీ మొహం చూస్తే, దర్శించుకుంటే తమకు మంచి జరుగుతుందని భావిస్తూ గత కొన్నేళ్లుగా భక్తులు ఆమె వద్దకు వస్తున్నారు. లక్ష్మి తనలో తానే మాట్లాడుకుంటుంది ఎవరితోనూ మాట్లాడదు. ఆమె తమతో మాట్లాడినప్పటికీ భక్తులు మాత్రం ఆమె చుట్టూ కూర్చుని సేవ చేయడం కనిపిస్తుంది. కొన్ని సమయాల్లో ఆమె కోపంగా, మరి కొన్ని సమయాలు శాంతంగా ఉంటుంది.

ప్రతిరోజు ఓ కొత్త చీర ధరించి ఫుట్ పాత్‌పై కూర్చునే లక్ష్మిని భక్తులందరూ అవధూతగా పిలుస్తుంటారు. ఓ భక్తుడు నిత్యం ఆమె ఆలనా పాలన చూడడం.. కొత్త చీరలు కొన్నివ్వడం చేస్తున్నాడు. స్థానికులు ఆమె కాల కృత్యాధులు, స్నానం చేయడానికి వీలుగా బాత్రూం సౌకర్యాన్ని కల్పించారు. పౌర్ణమి, పండగల సందర్భంగా భక్తులు లక్ష్మికి పాదపూజ చేయడం, ఆమె పేరున దేవాలయాల వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను చేపడుతున్నారు. నగరంలోని అల్వాల్, బిహెచ్ఇఎల్, పటాన్ చెరు, ఉప్పల్ మెహదీపట్నం, చంద్రాయన్ గుట్ట తదితర ప్రాంతాలతో పాటు వైజాగ్, బెంగళూరు, చెన్నై తదితర రాష్ట్రాల నుండి భక్తులు లక్ష్మీ దర్శనం కోసం వస్తున్నారు. వృద్ధురాలిని దేవుడి ధూతగా భావించి భక్తులు సేవలు చేస్తున్నారు. అయితే ఇదంతా మూఢ నమ్మకంగా కొట్టి పారేస్తున్న హేతువాదులు.

## ప్రభుత్వ భూముల కబ్జాలపై ఉన్నత స్థాయి విచారణ

**• శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పుకార్లను నమ్మవద్దు**

**• నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**లోకేశ్వరం, మే 30 (నిఘా న్యూస్):** ముధోల్ మండలం బోరిగాం గ్రామంలోని సర్వే నంబరు 249లో ఇటీవల కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు యత్నించిన విషయం వెలుగులోకి రావటంతో ఈ సమాచారాన్ని అందుకున్న రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, సంబంధిత భూమి హద్దులను గుర్తించటం జరిగింది. అని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆక్రమణలను తొలగిస్తూ, అవసరమైన చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. బోరిగాం ఘటన నేపథ్యంలో రెవెన్యూ, ల్యాండ్ సర్వే విభాగాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని జిల్లా యంత్రాంగం నియమించిందిని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఆ కమిటీ విచారణ కొనసాగిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలు చోటుచేసుకోకుండా నివారించేలా జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. అయితే ఈ వ్యవహారంలో కొంతమంది వ్యక్తులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసత్య ప్రచారాలు,పుకార్లు వ్యాప్తి చేయడానికి యత్నిస్తున్నట్లు గుర్తించిన్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ఎవరు అసత్య ప్రచారాలు, పుకార్లను నమ్మవద్దుఅని కలెక్టర్ కోరారు. బోరిగాం గ్రామ ప్రజలందరికీ జిల్లా యంత్రాంగం పూర్తి అండగా నిలుస్తోందని తెలిపారు. ఎక్కడా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ప్రకటనలో స్పష్టం చేశారు.

## గాంధీ భవన్‌లో.. అటెండర్ పోస్ట్ ఇచ్చినా పనిచేస్తా

**• కిషన్ రెడ్డి మొట్టికాయలు వేసినా రఘునందన్ బుద్ధి మారలేదు • టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**




**సంగారెడ్డి, మే 30 (నిఘా న్యూస్):** గాంధీ కుటుంబం గురించి బీజేపీ నేతలు తప్పుగా మాట్లాడుతున్నారని వాటిని మానుకోవాలని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ఏ పదవి ఇవ్వక పోయిన గాంధీ భవన్‌లో అటెండర్ పనిఇచ్చిన పార్టీకి సేవలు అందిస్తనని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధినేత నిజాయితీ, త్యాగం, ప్రేమ కలిగిన ఒకే నేత రాహుల్ గాంధీ అని తెలిపారు. బిజెపి ఎంపీ రఘునందన్ రావు ఎంపీ గా నీకు గౌరవం ఇస్తాం, కానీ లిమిట్స్ దాటి మాట్లాడోద్దని పేర్కొన్నారు.

1885లో కాంగ్రెస్ ఆవిర్భవించింది. బీజేపీ 1980లో పుట్టిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చరిత్రకు బీజేపీ చరిత్ర కు వంద ఏళ్ళ తేడా ఉందన్నారు. బీజేపీ పుట్టి కేవలం 45 ఏళ్ళు అయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు బీజేపీ మునిమనవడి వయస్సు పార్టీ ఉందని పేర్కొన్నారు. మోతిలాల్ నెహ్రూ, జవహర్ లాల్ నెహ్రూ, ఇంధిరా గాంధీ. వీరంతా స్వాతంత్ర్యానికి ముందు పుట్టిన వారేనన్నారు. మోడీ, కిషన్ రెడ్డి, బండి సంజయ్, రఘునందన్ రావు స్వాతంత్రం తరువాతే పుట్టారన్నారు. రఘనందన్ రావు చరిత్ర తెలుసుకోని మాట్లాడితే బాగుటుందిని తెలిపారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి బిజెపి రఘునందన్ లేదన్నారు. చరిత్రపై చర్చ చేసే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. బీజేపీకి ఎజెండా లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కొత్త కమిటీల కూర్పు అద్భుతంగా ఉందన్నారు. సామాజిక న్యాయం పాటించారాని పేర్కొన్నారు. పీఏసీ కమిటీలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేరు పెడితే బాగుండేదన్నారు. జగ్గారెడ్డికి ఏ కమిటీ లో స్థానం ఇచ్చినా సంతోష కరమేనన్నారు. జానారెడ్డి ఉన్న కమిటీ లో నాకు అవకాశం ఇచ్చారంటే నాకు ప్రమోషన్ ఇచ్చినట్లేనని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## ఐఈడి పేలి ముగ్గురు గ్రామస్తులకు గాయాలు



**చింతూరు, మే 30 (నిఘా న్యూస్):** బీజాపూర్ జిల్లా మద్దేడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రగుఫా గ్రామస్తులు బందేపారా గ్రామానికి పొలం పనుల కోసం వెళుతుండగా మావోయిస్టులు అమర్చిన ప్రెజర్ ఐఈడి పేలి గోటే జోగా(45)నాగయ్య(17) బద్దె సునీల్ (20) అను ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని చికిత్స కోసం అంబులెన్స్‌లో మద్దేడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకుని బలగాలు దర్యాప్తు చేస్తున్నాయి.

## నకిలీ విత్తనాలు అంటగడితే కేసుల నమోదు

### మధిర టౌన్ సిఐ రమేష్



**మధిర, మే 30 (నిఘా న్యూస్):** రైతులకు నకిలీ విత్తనాలు అంటగట్టి సొమ్ము చేసుకోవాలని చూస్తే కటకటాలపాలు కాక తప్పదని మధిర టౌన్ సిఐ రమేష్ హెచ్చరించారు. శుక్రవారం మధిర పట్టణంలో రూరల్ ఎస్ ఐ లక్ష్మీ భార్గవి, వ్యవసాయ శాఖ అధికారి సాయి దీక్షిత్‌తో పలు విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, ఇన్ వాయిస్ వివరాలు, బిల్ బుక్స్, ప్రిన్సిపుల్స్ సర్టిఫికెట్ పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ వానాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రసీదులు తప్పని సరిగా తీసుకోవాలని, తీసుకున్న రసీదులు పంట చేతికి వచ్చేవరకు భద్రపరుచుకోవాలని సూచించారు.గ్రామాల్లో లూజు విత్తనాలు అమ్మే వారి దగ్గర విత్తనాలు కొనుగోలు చేయొద్దన్నారు. అటువంటి విత్తనాలు అమ్మే వ్యక్తులు తారసపడితే గ్రామ వ్యవసాయ శాఖ అధికారులకు, పోలీసులకు తెలుపాలన్నారు. నాసిరకం నకిలీ విత్తనాలను రైతులకు అంటగడితే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వంచే ధృవీకరించబడిన కంపెనీల విత్తనాలు మాత్రమే అమ్మకాలు చేపట్టాలని షాప్ యజమానులకు సూచించారు.

## మద్యం సిండికేట్లకు.. ఎక్సైజ్ అనుమతులు..?



**• మద్యం దందాలో చేతులు మారుతున్న కోట్లు రూపాయలు**

**• మసిబారుతున్న పేదల జీవితాలు**

**• సేవాలాల్ సేన ఇల్లందు అధ్యక్షులు రమేష్ నాయక్**

**ఇల్లందు, మే (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం పోలారంలో సేవాలాల్ సేన మండల స్థాయి ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ ఇల్లందు మండలంలో ఎక్సైజ్ అధికారులు మద్యం సిండికేటుకు అనుమతి ఇచ్చారా లేక సిండికేట్ వ్యాపారులకు అమ్ముడు పోయారని ప్రశ్నించారు. మండలంలో ఏదెచ్చగా సిండికేట్ మద్యం దందా నడుస్తున్నప్పటికీ మామూళ్లకు అలవాటు పడిన ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసుకుని సిండికేట్ దందా నడిపిస్తున్నారని ఆరోపించారు. మండలంలో ఉన్న ప్రజల సొమ్ము సిండికేట్ వ్యాపారుల ద్వారా కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయని దీనిపై ఎన్ ఫోర్స్ మెంట్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. 1/70 యాక్ట్, పీసా చట్టాలు అమల్లో ఉన్న ఈ చట్టాలకు విరుద్ధంగా ప్రతి పంచాయతీలలో మారుమూల ప్రాంతాలలో బెల్ట్ షాపులు అడ్డు అదుపు లేకుండా పుట్టగొడుగుల్లా వెలిశాయని ఆరోపించారు. నిరక్షరాసులైన గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఎమ్మార్పీ ధరల కంటే అధిక రేట్లకు మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల్ని మోసగిస్తున్నారని అగ్రహించారు.

ఏజెన్సీ గ్రామాల్లో ప్రధానంగా యువకులు అధికంగా మద్యానికి బానిసలై కుటుంబాలలో ఘర్షణలకు పాల్పడుతున్నా రన్నారు . సిండికేట్ వ్యవస్థపై చర్యలు తీసుకోవాలని గతంలో సేవాలాల్ సేన జిల్లా కమిటీ తరఫున ఇల్లందు ఎక్సైజ్ శాఖ అధికారులకు వినతి పత్రం ద్వారా తెలపడం జరిగిందన్నారు. ఇల్లందు ఎక్సైజ్ కార్యాలయాన్ని సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ముట్టడి చేసినప్పటికీ అధికారులు మాత్రం సిండికేట్ వ్యవస్థపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఎక్సైజ్ శాఖ అంతర్యం ఏమిటో తెలపాలన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి సిండికేట్ దందాపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో తేజావత్ సురేష్, భూక్య భాస్కర్, వాంకుడోత్ నాన్నక, వాంకుడోత్ లాలు, భూక్య సాయి, లకావత్ బోడకృష్ణ,బానోత్ మోహన్, బాబు తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com